ప్రజల సమస్యలపై పోరాటం

# భారతీయ వెలుగు

తెలుగు దినపత్రిక

RNI NO T G TEL/26/A0320

గురువారం జనవరి 15, 2026 | సంపుటి :01 | సంచిక :01 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

### స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ

పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.



## 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన

### సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

- రిజిస్ట్రేషన్ రుసుము ..తీగ లాగితే..కదులుతున్న డొంక...!
- తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్ల పత్రపై అనుమానాలు
- కూపీ లాగుతున్న అధికారులు



ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఎన్ని లావాదేవీల్లో ఇలాంటి పొరపాట్లు జరిగి ఉంటాయనే దానిపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రూ.వందల కోట్ల విలువైన భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో మాత్రం రుసుం మొత్తంలో నామమాత్రంగా 1శాతం చెల్లించినా లావాదేవీలు పూర్తయ్యాయి. పేజి 2లో ▶

## ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి ఝుఓ

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి



2లో

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

- రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన
- అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు.

పేజి 2లో ▶



## ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి: పవన్ కల్యాణ్

సంప్రదాయాల పండుగ: సంక్రాంతి అంటేనే భోగిమంటలు, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, రంగురంగుల ముగ్గులు మరియు పిండి వంటల సమాహారమని ఆయన గుర్తుచేశారు.
ప్రశాంతత: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతి, సామరస్యం వెల్లివిరుస్తున్నాయని, ప్రశాంతత ఉన్న చోట రోజూ పండుగేనని పవన్ పేర్కొన్నారు.
సౌభాగ్యం: మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రతి ఇంట్లో సర్వైశ్వర్యాలను, సౌభాగ్యాన్ని నింపాలని ఆయన ఆకాంక్షంచారు.

- పండుగ శుభాకాంక్షలు: తెలుగు ప్రజలందరికీ పవన్ కల్యాణ్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.
- సంప్రదాయాల కలయిక: భోగి మంటలు, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, రంగవల్లులు మరియు పిండివంటలతో పల్లెలు కళకళలాడుతున్నాయని కొనియాడారు.
- రాష్ట్రంలో ప్రశాంతత: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో శాంతి, సామరస్యం వెల్లివిరుస్తున్నాయని.. ప్రశాంతత ఉన్న చోట రోజూ పండుగేనని పేర్కొన్నారు.
- సౌభాగ్యం: సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్యకాలంలో ప్రతి ఇల్లూ సౌభాగ్యం మరియు సర్వైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షంచారు.

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. “శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నాను” అని పవన్ పేర్కొన్నారు. పేజి 2లో ▶

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?: సీపీ సజ్జనార్



2లో

- మహిళా అధికారిపై విమర్శలు: ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమని, ఇది మహిళా అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందని సీపీ పేర్కొన్నారు.
- మీడియా ప్రతినిధుల అరెస్ట్: విచారణకు సహకరించకుండా కొందరు మీడియా ప్రతినిధులు పరారవుతున్నారని, ఒకరు బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.
- అసహకారం: విచారణకు వస్తానని చెప్పి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకోవడం వంటి చర్యల వల్లే అరెస్టులు చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి తలసానిపై ఎస్ఆర్ నగర్ పీఎస్‌లో కేసు నమోదు



2లో

## సుక్మా జిల్లాలో 29 మంది మావోయిస్టులు లొంగుబాటు



2లో

## ఏపీ అభివృద్ధిలో వేగమే కీలకం: మంత్రి లోకేశ్



అమరావతి: వేగమే అభివృద్ధికి కీలకమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే అనుమతుల నుంచి గ్రౌండ్ యాక్షన్‌కి వచ్చిన భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు అనంతపురంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ACME గ్రూప్ ఏర్పాటు చేస్తున్న 400 మెగావాట్ల సోలార్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ఆమోదం తెలిపిందన్నారు. గ్రిడ్ విశ్వసనీయతను పెంచడంలోనూ, భారత్ స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను వేగవంతం చేయడంలోనూ ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామిగా నిలుస్తోందని లోకేశ్ పేర్కొన్నారు.



# సంపాదకీయం

## బెంగాల్‌లో బీజేపీ గెలవగలదా

పాత ఏడాది చివరి ఘడియల్లోనూ కొత్త ఏడాది ఆగమిస్తున్న వేళ చాలా మంది రాజకీయనాయకులు తమ కుటుంబసభ్యులతో ఉల్లాసంగా గడపాలని భావిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా భిన్నమైన వ్యక్తి. ఆయన తరహాయే వేరు. డిసెంబర్ 31న ఆయన పశ్చిమబెంగాల్‌లో ఉన్నారు. మరో రెండు నెలల్లో రానున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు తమ పార్టీ నేతలను ఆయన సమాయత్తం చేశారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల కౌన్సిలర్లు, పార్టీలో కీలక పదవుల్లో ఉన్నవారితో ఆయన సమాలోచనలు జరిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల మ్యాప్ లను ప్రదర్శించి, 294 స్థానాలకు గాను 162 స్థానాల్లో పార్టీ గెలిచే అవకాశాలున్నాయని, 49 స్థానాల్లో హోరాహోరీ పోరాడవలసి ఉంటుందని, 83 స్థానాల్లో బలహీనంగా ఉన్నామని వెల్లడించారు. పోలింగ్ బూత్‌ల వారీ వివరాలు, జిల్లా నివేదికలు, గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా సమీక్షలు నిర్వహించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి, ఏఏ జోన్లలో ఏ స్థాయిలో ప్రచారం నిర్వహించాలో సూచించారు. కేంద్ర హోం మంత్రి పర్యటనతో ఈ జనవరి 17, 18 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనకు రంగం సిద్ధమయింది. రెండు రోజులు సుడిగాలి పర్యటన జరిపే మోదీ జనవరి 18న హౌరాలో భారీ ర్యాలీనుద్దేశించి ప్రసంగించనున్నారు.

బిహార్ ఎన్నికల తర్వాత మోదీ, అమిత్ షా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న ఎన్నికలు పశ్చిమబెంగాల్‌వే, సందేహం లేదు. ప్రతి ఎన్నికనూ జీవన్మరణ సమస్యగా తీసుకునే ఈ నేతలు బెంగాల్‌లో ఈసారి సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధపడుతున్నారు. బెంగాల్ ఎన్నికలు సాధారణమైనవి కావని వారికి తెలుసు. తమిళనాడు, కేరళలో బలం పుంజుకోవడం, అస్సాం, పుదుచ్చేరిలో ఉన్న ప్రభుత్వాలను కాపాడుకోవడం కంటే పశ్చిమబెంగాల్‌లో అధికారాన్ని తృణమూల్ కాంగ్రెస్ నుంచి హస్తగతం చేసుకోవడమే చాలా చాలా ముఖ్యం. గత 14 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీని గద్దెదించడమే ధ్యేయంగా బీజేపీ పావులు కదుపుతోంది. అక్కడ వామపక్షలకు కానీ, కాంగ్రెస్‌కు కానీ కాషాయ పార్టీ ధాటిని సమర్థంగా ఎదుర్కొనే శక్తి లేదు. ఒక్క మమతా బెనర్జీని దెబ్బతీస్తే బెంగాల్‌లో తమకు తిరుగులేదని బీజేపీ నేతలు భావిస్తున్నారు. గత 14 ఏళ్లలో బెంగాల్‌లో స్త్రీలపై జరిగిన అత్యాచారాలు, అవినీతి, ఇతర అక్రమాల చిట్టా విప్పడం, ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోవడం, పెద్ద ఎత్తున బంగ్లాదేశ్ చొరబాటుదారులను అనుమతించి ఓటర్ల జాబితాలో చేర్పించారని ఆరోపించడం... ఇత్యాది ఆయుధాలు బీజేపీ వద్ద ఎన్నో ఉన్నాయి. సరిపోతాయా? బెంగాల్‌లో మమతా బెనర్జీ అనే బెబ్బులిని బంధించేందుకు ఇవేవీ సరిపోవని మోదీ, షాకు తెలియనిది కాదు.

మోదీ వర్సెస్ దీదీగా సాగుతున్న ఈ ఎన్నికలు ప్రధానంగా బీజేపీ, దాని వ్యతిరేక శక్తుల మధ్య జరుగుతున్నాయి. మోదీ--షా ఆకర్షణ పూర్తిగా పనిచేయని రాష్ట్రాల్లో బెంగాల్ ప్రధానమైనది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలు కాంగ్రెస్‌ను, ఆ తర్వాత దాదాపు మూడున్నర దశాబ్దాలు వామపక్షలను ఆదరించిన బెంగాల్ ప్రజలు, తృణమూల్ కాంగ్రెస్‌ను ఆదరించారే కాని బీజేపీని దరి చేర్చుకునేందుకు అంత ఉత్సుకత ప్రదర్శించలేదు. నిజానికి పశ్చిమబెంగాల్‌లో వామపక్షల ధాటిని ఎదుర్కొని ఎర్రసేనతో ఉగ్రంగా తలపడి, అనేక హింసాత్మక దాడులను ఎదుర్కొన్న మమతా బెనర్జీని కాంగ్రెస్ దరిచేర్చుకోలేకపోయింది. ఆమె పార్టీని మిత్రపక్షంగా బీజేపీ కాపాడుకోలేకపోయింది. పీవీ నరసింహారావు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న మమతా బెనర్జీ 1997లోనే స్వంత పార్టీని ఏర్పాటు చేశారు. వాజపేయి ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మన్మోహన్ ప్రభుత్వంలోనూ రైల్వే మంత్రిగా ఉన్నారు. తొలుత లోక్ సభ ఎన్నికల్లో, తర్వాత స్థానిక ఎన్నికల్లో వామపక్షలను ఊడ్చివేసిన మమత 2011 అసెంబ్లీ ఎన్నికల్లో 34 ఏళ్లుగా ఉన్న లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని గద్దెదించి చరిత్ర సృష్టించారు. సాదాసీదా ముతక చీర, స్లిప్పర్లు ధరించి ప్రజల మధ్య సామాన్యురాలిగా సంచరించే మమతా బెనర్జీని గద్దెదించేందుకు బీజేపీ ఇవాళ సామ, దాన, భేద దండోపాయాలను ప్రయోగిస్తోంది.

2014లో కేంద్రంలో నరేంద్రమోదీ హిందూ హృదయ సమ్రాట్‌గా అడుగు పెట్టిన తర్వాతే పశ్చిమబెంగాల్‌లో ప్రవేశించేందుకు బీజేపీ సాహసంతో అడుగులు ముందుకు వేసింది. వామపక్షల, కాంగ్రెస్ ఓటు బ్యాంకు క్రమంగా పడిపోవడం, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుండడం ఇందుకు తోడ్పడుతోంది. బెంగాల్‌లో ముస్లింలు 30 శాతం పైగా ఉండడం, బీజేపీ కేంద్రీకృత ఎన్నికల యంత్రాంగం వ్యూహాత్మకంగా మమతా బెనర్జీని హిందూ వ్యతిరేకశక్తిగా చిత్రించడం, స్థానిక నాయకులను ప్రోత్సహించడం వల్ల ఆ పార్టీ కొంత బలం పుంజుకుంది. గత పదేళ్లలో ఇతర రాష్ట్రాల్లో పొందిన వ్యాప్తితో పోలిస్తే బెంగాల్‌లో బీజేపీ వ్యాప్తి తక్కువే. తనకు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ పుంజుకుంటోందని తెలిసిన తృణమూల్ భారీ ఎత్తున సంక్షమ పథకాలను, నగదు బదిలీని చేపట్టింది. బెంగాలీ ఉప జాతీయ వాదాన్ని రెచ్చగొట్టి బీజేపీని స్థానిక సంస్కృతిని వ్యతిరేకించే పార్టీగా చిత్రించింది. రవీంద్రుడు వంటి సాంస్కృతిక చిహ్నాలను ఉపయోగించుకుని హిందూ జాతీయవాదం స్థానిక అస్తిత్వానికి వ్యతిరేకమనే భావన కల్పించేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో బీజేపీ మతతత్వానికి తాను వ్యతిరేకమంటూ దాదాపు 30 శాతం ఉన్న ముస్లిం ఓట్లను సంఘటితం చేసుకోగలిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బలమైన కేడర్‌ను నిర్మించుకుని బీజేపీ చొచ్చుకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోంది.

అయినప్పటికీ బెంగాల్‌లో బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది. బెంగాల్‌లో ఆరెస్సెస్ శాఖలూ విస్తరిస్తున్నాయి. అక్కడి హిందూ సాంస్కృతిక వారసత్వాలను ఉపయోగించుకుని, రామకృష్ణ మిషన్ వంటి స్థానిక సంస్థలతో సంబంధాలు పెట్టుకుని బీజేపీ బలోపేతం అవుతోంది. నిజానికి బీజేపీ పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ సంస్థాపకుడు, అంతకు ముందు హిందూ మహాసభ ప్రధాన నేతల్లో ఒకరైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బెంగాలీ నాయకుడు అయినప్పటికీ పశ్చిమబెంగాల్‌లో బీజేపీ నిలదొక్కుకోవడం అంత సులభం కావడం లేదు. వామపక్షలు బలంగా ఉండడం వల్ల, రామజన్మభూమి ఉద్యమం తర్వాత కూడా బెంగాల్‌లో హిందూత్వ భావోద్వేగాలను రేకెత్తించలేకపోయిన బీజేపీకి వామపక్షలు, కాంగ్రెస్ బలహీనమైన తర్వాతే మరింత బలపడేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి. వివేకానందుడు, సుభాష్ చంద్రబోస్, బంకించంద్ర ఛటర్జీ వంటి సాంస్కృతిక మూర్తుల పేర్లను ప్రస్తావించడం, వందేమాతరంను స్వంతం చేసుకునే ప్రయత్నం చేయడం, మమతను ముస్లింల అనుకూల, హిందూత్వ వ్యతిరేకశక్తిగా చిత్రించడం వంటి ప్రచారాన్ని బీజేపీ ఉధృతం చేస్తూ వస్తోంది. దీనివల్ల 2019, 2014 లోక్‌సభ ఎన్నికల్లోనూ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సగటున 40 శాతం ఓట్లను బీజేపీ సాధించుకోగలిగింది.

బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించగలదా? ఆ రాష్ట్ర జనాభాలో 70 శాతంగా ఉన్న హిందువుల్లో 60 శాతం మందికి పైగా తమ వైపు మొగ్గు చూపితేనే బీజేపీ అక్కడ జయపతాక ఎగురవేయగలదు. బీజేపీ హిందూత్వ సిద్ధాంతానికీ, హిందూ మతంలోని వైవిధ్యానికీ మధ్య సాగుతున్న సమరం ఇది. ప్రతి ఒక్కరూ కాళీమాతను పూజించే ఈ ప్రాంతంలో హిందూత్వ ఆధారంగానే పోరాడడం, మమతా బెనర్జీకి వ్యతిరేకంగా హిందువులను సమీకరించడం సాధ్యం కాకపోవచ్చు. స్వయంగా కాళీ భక్తురాలైన మమతా బెనర్జీ గత ఎన్నికల్లో కాళీ మంత్రాలను ఉచ్చరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. ఒవైసీ నేతృత్వంలోని ఎఐఎంఐఎంతో పాటు ఒకటి రెండు చిన్నా చితకా ముస్లిం పార్టీలు ఉన్నప్పటికీ, ముస్లిం ఓట్లు చెప్పుకోదగిన విధంగా చీలిపోయే అవకాశాలు తక్కువే.

ఈ నేపథ్యంలో అమిత్ షా బెంగాల్ వెళ్లి వచ్చిన వారం రోజుల్లోనే కోల్‌కతాలోని ఐ--పాక్ కార్యాలయంపై ఈడీ దాడులు జరపడానికి ప్రాధాన్యం ఉన్నది. గెలిచే స్థానాల్లో సర్వశక్తులు ఒడ్డి పోరాడడం, ఉధృతంగా ప్రచారం చేయడం, పోలింగ్ బూత్ స్థాయి వ్యూహరచన చేయడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థి బలహీనతలపై దెబ్బకొట్టడం మరో ఎత్తు. ఇటువంటి వ్యవహారాల్లో అమిత్ షాది అందెవేసిన చేయి. ఐదేళ్ల క్రితం జరిగిన ఒక బొగ్గు కుంభకోణంలో వచ్చిన డబ్బులు మనీలాండరింగ్ ద్వారా ఐపాక్ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్‌కు చేరాయన్న అనుమానంతో ఈడీ అధికారులు ఆయన కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ దాడుల పేరుతో తమ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లు బీజేపీ స్వాధీనపరుచుకుంటుందన్న అనుమానంతో మమతా బెనర్జీ మందీ మార్బలంతో, పోలీసు బలగాలతో ఐ--పాక్ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ అధికారుల నుంచి ఫైళ్లను, ఎలక్ట్రానిక్ ఆధారాలను లాక్కున్నారు.

## మాజీ మంత్రి తలసానిపై ఎస్ఆర్ నగర్ పీఎస్‌లో కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన ఓ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి తలసాని చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రవికిరణ్ దేవులపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఆర్ నగర్ పోలీసులు తెలిపారు.

## సుక్మా జిల్లాలో 29 మంది మావోయిస్టులు లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట బుధవారం 29 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. గోగుండాలో ఎఫ్ఓబీ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) ఏర్పాటు తర్వాత మావోయిస్టు కార్యకలాపాలు చాలా వరకు అదుపులోకి వచ్చాయని ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారంతా దర్భ, కేరళ పాల్ ఏరియా కమిటీలో చురుగ్గా వ్యవహరించిన వారేనన్నారు. తాజా పరిస్థితులు గమనించి మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి లొంగిపోతే మంచిదన్నారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్గ ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

మొదటి పేజీ తరువాయి

రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

## జర్నలిస్టులపైనే సిట్ ఎందుకు

మొదటి పేజీ తరువాయి

జర్నలిస్టుల అరెస్టుపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెతుకు ఆనంద్ మండిపడ్డారు. జర్నలిస్టులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ వార్త చానల్‌లో వచ్చిన కథనం నేపథ్యంలో చానళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు కోసం రేవంత్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంలో సీరియల్స్‌లో మాదిరి 8 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు.

ఎప్పుడో రేవంత్ రెడ్డిపై పోస్టు పెట్టిన కావలి వెంకటేశ్‌పైనా సిట్ వేశారని మెతుకు ఆనంద్ తెలిపారు.

కొడంగల్ మద్దూరుకు చెందిన వ్యక్తిని కూడా సిట్‌లో ఇరికించారని పేర్కొన్నారు. అసలు సిట్ అనే దానికి ఏమైనా విలువ ఉందా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలి.. స్టాండ్ అంటే నిలబడాలేమో అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ అనుచరులు మా వాళ్లను బెదిరించారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ అవాస్తవాలు ప్రచారం చేస్తే సిట్ వేశారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా అర్ధరాత్రి బుల్లెట్ మీద పోతున్నాడని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై సిట్ వేయరా అని ప్రశ్నించారు. ఆ రోజు ప్రెస్‌మీట్‌లో కోమటిరెడ్డికి ఏడుపొక్కటే తక్కువైందని అన్నారు. ఇంత విషమిచ్చి చంపండని కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని గుర్తుచేశారు. మరి ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న వారిపై సిట్ వేయరా అని నిలదీశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటి ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేశారని మెతుకు ఆనంద్ గుర్తుచేశారు. బిల్లులు చెల్లించేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా కమీషన్లపై ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. దానిపై కదా సిట్ వేయాల్సింది అని అన్నారు. తుపాకీ పెట్టి బెదిరించి రూ.300 కోట్లు అడిగారని మంత్రి కొండా సురేఖ కూతురు చెప్పారు.. దానిపై కదా సిట్ వేయాల్సిందని అన్నారు. ములుగు జిల్లాలో మంత్రి ఇసుక దందా చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందని తెలిపారు. దానిపై రేవంత్ రెడ్డి ఎందుకు సిట్ వేయలేదని ప్రశ్నించారు. వికారాబాద్‌లో ఎవరిని కదిలించినా కమీషన్లే అని విమర్శించారు. పోలీసుల దగ్గర మామూళ్లు, ట్రాన్స్‌ఫర్లకు కమీషన్లు అడుగుతున్నారని తెలిపారు. మోమిన్‌పేటలో రెండేళ్లలో ముగ్గురు సీఐలు మారారని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

మొదటి పేజీ తరువాయి

సాఫ్ట్‌వేర్‌లో లోపాలు ఉంటే... దస్త్రాలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు మిన్నకున్నారు. 2020లో ప్రైవేటు సంస్థ ద్వారా ప్రారంభమైన ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు... అనేక సాంకేతిక లోపాలు కనిపించడం గమనార్హం. జనగామలో వెలుగుచూసిన సాగు భూముల రిజిస్ట్రేషన్ ఈ-చలానా చెల్లింపుల్లో మోసం వ్యవహారంలో రోజురోజుకు అనేక కొత్త విషయాలు బహిర్గతం అవుతున్నాయి. ఏసిబి ఎస్పీ సింధుశర్మ నేతృత్వంలోని హైలెవెల్ కమిటీ ఈ వ్యవహారంపై అన్వేషణ ప్రారంభించింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ప్రకారం... భూమి మార్కెట్(బుక్ వాల్యూ) విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీ, మ్యుటేషన్‌కు ఎకరాకు రూ.2,500, పాస్ పుస్తకానికి రూ.350, హరితపన్నుగా రూ.50... ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా చెల్లించాలి. మార్కెట్ విలువ ఆన్‌లైన్‌లో ముందుగానే నిర్ధారించి ఉంటుంది. సర్వే నంబరును ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే ఎంత చెల్లించాలనేది కంప్యూటర్ తెరపైన కనిపిస్తుంది. చెల్లింపుల్లో ఏ ఒక్క రూపాయి తక్కువైనా ఆ రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా తిరస్కారానికి గురవుతుంది. కానీ, 4,800 లావాదేవీల్లో 1శాతం రుసుం మాత్రమే చెల్లించినా ఎక్కడా రిజిస్ట్రేషన్ రిజెక్ట్ అవలేదు. ధరణి/భూభారతి పోర్టల్‌లో ఉన్న బలహీన సాంకేతికత అక్రమ లావాదేవీలకు ఆస్కారం కల్పించిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ధరణిని ప్రైవేటు సంస్థ నిర్వహించగా, ఇప్పుడు భూభారతి ఎన్ఐసీ చేతిలో ఉంది. ధరణి నుంచి భూభారతిగా మారిన తర్వాత కొనసాగిన లోపాలు, ప్రస్తుతం వెలుగు చూసిన ఈ-చలాన్ల సొమ్ము దారిమళ్లింపునకు అనుమతిచ్చిన సాఫ్ట్‌వేర్ బలహీనతలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించింది. సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు వీటిపై ఎన్ఐసీ నిపుణులతో చర్చిస్తున్నట్లు సమాచారం. సాగు భూముల రిజిస్ట్రేషన్లకు అత్తెసరు ఛార్జీలు చెల్లించినా వాటిని ఆమోదించి డీడ్స్‌పై సంతకాలు చేసిన తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ సెంటర్‌లో చలానా చెల్లించి నిర్దిష్ట తేదీన తహసీల్దారు-సంయుక్త సబ్ రిజిస్ట్రార్ వద్దకు భూముల క్రయ, విక్రయదారులు, నలుగురు సాక్షులు కూడా వస్తారు. పాసుపుస్తకాలను, ఫొటోలను, సెల్ నంబర్లను పరిశీలించుకోవడం, రికార్డుల్లో ఉన్న వ్యక్తి, హాజరైన యజమాని ఒక్కరేనా అనేది తేల్చుకోవడం తహసీల్దారు బాధ్యత. దీంతోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లించారా అనేది కూడా తప్పనిసరిగా పరిశీలించడమనేది మరో ముఖ్యమైన విధి. ఈ విషయంలో ధరణి ఆపరేటర్ ముఖ్య సహాయకుడిగా పనిచేయాలి. కీలక బాధ్యతల విషయంలో తహసీల్దార్లు, ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర అంశంగా రెవెన్యూ శాఖ భావిస్తోంది.

## ఏపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు

మొదటి పేజీ తరువాయి

:తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.

కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?: సీపీ సజ్జనార్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. "మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలి. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారు? పిలిస్తే.. విచారణకు రావాలి కదా. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారు. అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.

త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి.సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోంది"అని సీపీ తెలిపారు.

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
గురువారం జనవరి 15, 2026

# ఖమ్మం పిలుస్తోంది.. పోయి రావలె!

» సిపిఐ శతాబ్ది ఉత్స వాలు
» జనవరి 18న ఖమ్మం మరోసారి ఎరుపెక్కనుంది.
» ఆకుల అమరయ్య సీనియర్ జర్నలిస్ట్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
మన ఒంట్లోని నెత్తురు ఎరుపు,... గులాబీ రంగు ఎరుపు,... మార్పు కోరే వాళ్ల జెండా ఎరుపు... మలుపు తిరిగే చోటా, ముప్పు నివారించే చోటా ఎరుపు,... మార్కులేసే చోటా ఎరుపే... అయినా శ్రీ.శ్రీ. ఎందుకో 'ఎరుపంటే కొందరికి భయం,.. భయం.. వాళ్లకంటే పసిపిల్లలు నయం.., నయం' అన్నారు.
ఇంతకీ సంగతేంటంటే, కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో పుట్టి వందేళ్లైంది... "తారీఖులు దస్తావేజులు... ఇవి కావోయ్ చరిత్రకర్థం" అంటున్నా ఈ డేట్లపైనా వాళ్లల్లో వాళ్లకి తకరారుంది... సీపీఐకి ఇప్పటికే రజతోత్సవం, స్వర్ణోత్సవం, మణి మహోత్సవం, అమృతోత్సవం జరిగాయి. ఇప్పుడు శతాబ్ది ఉత్సవం. ఇందుకు వేదిక... ఖమ్మంమెట్టు అనే ఖమ్మం. కమ్యూనిస్టుల ఖిల్లా. 2026 జనవరి 18న ఖమ్మం మరోసారి ఎరుపెక్కనుంది... లెక్కకు మిక్కిలి జనం వస్తారని సీపీఐ నేతలు చెబుతున్నారు.
శతాబ్ది ఉత్సవాల ముగింపు మీటింగ్ ముచ్చట్లు చెప్పడానికి- ఈమధ్య కొత్తగూడెం ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సత్యం, పార్టీ సీనియర్లు పల్లా వెంకటరెడ్డి, పశ్యపద్మ, పార్టీ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ, నరసింహా లాంటి వాళ్లందరూ మాట్లాడుకుని- మీడియా వాళ్లను మధ్యాహ్నం భోజనానికి రమ్మన్నారు.
నేనూ చాలా కాలం కమ్యూనిస్టు పార్టీల బీట్లను చూసినందువల్లనో లేక మా మంచి మిత్రుడు బొమ్మకంటి కిరణ్ చెప్పడం వల్లనో ఏమో- నేనంటే బాగుండే కె.దశరథ్ ఫోన్ చేసి విషయం చెప్పాడు. కమ్యూనిస్టు పార్టీ పిలుపు కదా, ఉండబట్టలేక నేనూ వెళ్లా. అప్పటికే అందరూ హైదరాబాద్ మినర్వా హోటల్ లో సుఖాసీనులై ఉన్నారు. నాతో పాటు ఈ బీట్ చూసిన పాత మొహాలు రెండుమూడే కనబడ్డా నాయకులందరూ పాతవాళ్లే గనుక బెరుకులేకుండా వెనక సీట్లో కూర్చున్నా.. (పార్లమెంటులో కూడా బ్యాక్ బెంచ్ కి పెద్ద ప్రాధాన్యం ఉంటుంది తెలుసుకదా!).
ఉపన్యాసాలు షురూ అయ్యాయి..
నిజానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చరిత్ర రాస్తే రామయణం, వింటే మహాభారతం. 1917- రష్యా విప్లవం ప్రపంచాన్ని కుదిపేస్తే ఆ చైతన్య కెరటాలౌ నదీనదాలను, హిమాలయాలను దాటి భారతదేశాన్నీ తాకాయి. వందేళ్ల కిందట ఇంగ్లీషోడి పాలనలో ఇండియాలో రెండు పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు- సంస్థల రూపంలో పురుడుపోసుకున్నాయి. ఒకటి భారత కమ్యూనిస్టు పార్టీ మరొకటి -- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. మహాత్మాగాంధీని మట్టుబెట్టినట్టు ఆరోపణలున్న ఆర్ఎస్ఎస్ నేడు అసాధారణ శక్తి. త్యాగాలు, పోరాటాల పునాదుల మీద పుట్టామని చెప్పే సిపిఐ తుపానులో చిక్కిన నావ.
1925 డిసెంబర్ 26 నుంచి 28 వరకు కాన్పూరులో జాతీయ సదస్సు నిర్వహించాలని బొంబాయిలో ఉండే శ్రీపాద అమృత్ డాంగే, విదేశాల్లో ఉన్న విప్లవకారుడు సత్యభక్త్ లాంటి వాళ్లు అనుకున్నారు. మీటింగు పెట్టారు. 500 మంది వచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ని అధికారికంగా ప్రకటించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం హడలెత్తింది. 'బోల్షెవిక్ ప్రమాదం'పై నిఘా పెంచింది. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు లాంటి వాళ్ల తలలు తీయించింది. ఊపిరి కాపాడుకున్న అజయ్ ఘోష్ ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు.
ఇలా అనేకం జరిగాక.. స్వాతంత్ర్యం వచ్చాక.. పార్లమెంటుకు 1951-52లో జరిగిన తొలి ప్రజాస్వామిక ఎన్నికల్లో సిపిఐ దేశంలో రెండో పెద్ద పార్టీ. 1957లో కేరళలో కమ్యూనిస్టు ఈఎంఎస్ నంబూద్రిపాద్ సర్కార్.. ఇక అధికారమే తరువాయి అనుకుంటుంటే కాంగ్రెస్ ఊరకుంటుందా? రెండేళ్లు తిరక్కుండానే నంబద్రిపాద్ ను బర్తరఫ్ చేసేసింది. కమ్యూనిస్టులు కుయ్యోమొర్రో అనేట్టు చేసింది. అయినా ఈ మొండోళ్లు పట్టువీడకుండా జనంలో ఉన్నారు. 1964 వరకు 3 లోక్‌సభల్లో ప్రధాన ప్రతిపక్షం సీపీఐ.
ఇంతలో వీళ్లలో వీళ్లకే ముసలం.. ఆలోచనలు, వ్యూహాలు మారాయి. మార్క్స్, ఏంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావో.. మొదటి ముగ్గురు అందరికీ ఓకే.. చివరి ఇద్దర్లోనే తేడా.. వ్యూహాల మార్పు.. నిషేధాల మధ్య పార్టీ సభ్యత్వ పతనం. 1964లో సీపీఐ మహా చీలిక, సీపీఐ(ఎం) అవతరణ.
ఆ తర్వాతి కాలప్రవాహంలో కొడవలి పదును తగ్గింది. కంకులు చెల్లాచెదరయ్యాయి. చీలికలు 'అనివార్యం' అయ్యాయి. అంతమాత్రాన కమ్యూనిస్టులు కాడిపడేస్తారా!.
కొన్ని రోజులు భారంగా అనిపించవచ్చు, దానర్థం ఆగిపోయారని కాదు. పురోగతి నెమ్మదిగా ఉన్నా, అదీ పురోగతే. ఓటమి గెలుపునకు పునాది. జీవితాల్ని ఫణంగా పెట్టి పోరాటాలకు పదును పెట్టే లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులు, పార్టీ హోల్ టైమర్లు కమ్యూనిస్టు పార్టీలకు పెట్టని కోటలు.
ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతవేత్త అనిల్ రాజిమ్వాలే చెప్పినట్టు -- "కమ్యూనిస్టులు మారుతున్న కాలానికి తగ్గట్టుగా మారి" జనంలో నిలబడతారు, కొట్లాడతారు.
ఆ స్ఫూర్తికి ఈ వందేళ్ల ఉత్సవం సాయపడుతుందని అందరూ చెప్పి చేతులు కడుక్కుంటుంటే మా మిత్రుడు పి. ఆంజనేయులు "ఓ ఫోటో దిగుదామా" అన్నాడు. ఇంతలో అటొచ్చిన సహచరులు సతీష్ ఓరుగంటి, నాదెండ్ల తిరుపతయ్య, శ్రీనివాస్, అజిత.. 'మేము రావొద్దా' అన్నారు. అదిగో అలా వచ్చిందే ఈ ఫోటో.
తిండి తిన్నాక 'ఇక బయల్దేరదామా' అని మరో మిత్రుడు మురళికృష్ణ అంటుంటే ఇంతదూరం వచ్చి మఖ్దూం గారి పటాన్ని చూసి ఆయనకో దండం పెట్టి వద్దామన్నా. ఆయన పేరిటున్న భవనం ఈ నూరెళ్ల పండక్కి సర్వాంగ సుందరంగా తయారైంది. కమ్యూనిస్టు ఉద్యమానికి ఊపిరి పోసిన యోధులు, తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపిన వీరులు, అసువులు బాసిన అమరులు ఎందరెందరివో చిత్రపటాలు దర్శనం ఇచ్చాయి. అందరికీ తలలు వంచి నమస్కరించాం. నాలుగంతస్థులు తిప్పి చూపిన కూనంనేనికి ధన్యవాదాలు చెప్పి మఖ్దూం భవన్ ముందు ఇలా ఓ ఫోటో దిగి ఆఫీసుల బాట పట్టాం.

## గోల్డ్ కప్ విజేతగా నిలిచిన శేకాపూర్







**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి :14**
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రమశిక్షణ, అంకితభావంతో ఆడిన వారు గెలిచారని, ఖిజార్ యాపై గోల్డ్ కప్ విజేతగా నిలిచిన శేఖపూర్ జట్టుకు అభినందనలు అని అసెంబ్లీ బిఆర్ ఎస్ అసెంబ్లీ ఫ్లోర్ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు అన్నారు బాగారెడ్డి క్రీడా మైదానంలో బుధవారం నాడు ఖిజార్ యపై గోల్డ్ కప్.4 కప్ ఫైనల్ క్రికెట్ పోటీలు నరాలు తెగెంత ఉత్కంఠ భరితంగా సాగాయి.మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యేలు కొన్నింటి మాణిక్ రావు,చింత ప్రభాకర్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ ఖిజర్ యపై గోల్డ్ కప్ తో స్థానిక క్రీడాకారులకు ఐపీఎల్, రంజి ట్రాఫీ, జోనల్, రాష్ట్రస్థాయి ఆటగాళ్లను జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరంలో తీసుకొనివచ్చి ఆడించడం ద్వారా యువత ఎంతో నేర్చుకోవచ్చని, ఈ టొర్ని ద్వారా జహీరాబాద్ పేరు దేశంలో మారుమోగుతుందని, దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యపై చొరవ చూపడం అభినందనీయం అని, టొర్ని గెలిచిన జట్టుకు 7 లక్షల విన్నర్, 4 లక్షల రన్నర్ ప్రైజ్ మనీతో టొర్ని నిర్వహిస్తూ ఇక్కడి నుంచి ఆటగాళ్లను రంజి, జోనల్ స్థాయి ఆటల్లో ప్రమోట్ చెయ్యాలని అన్నారు. జై సేవాలాల్ జహీరాబాద్ మరియు షెకాపూర్ సీసీ జట్ల మధ్య జరిగిన పోరులో టాస్ ఓడి శేఖపూర్ సీసీ బ్యాటింగ్ చెయ్యడంతో నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 160 పరుగులు చేయడంతో 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి జై సేవాలాల్ సీసీ జట్టు 19 ఓవర్లలో 154 పరుగులు చేసి ఆలౌట్ అవ్వడంతో 6 పరుగుల తేడాతో విజయం సాధించి ఖిజార్ యాపై గోల్డ్ కప్.4 ఛాంపియన్ గా అవతరించింది. అల్రౌండర్ విశాల్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఇచ్చారు. మ్యాన్ అఫ్ ది సిరీస్ గా విశాల్ గోదార కు ముఖ్య అతిధుల చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీ ఇచ్చారు.

## గోదారంగనాథస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం



**అమీర్పేట్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) జనవరి 14**
ఈరోజు బాల్కంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గోదారంగనాథస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ కేతినేని సరళ హాజరై దేవుని ఆశీస్సులు పొందారు. అలాగే కసాని శ్రీశైలం గౌడ్ ఉపాధ్యక్షులు, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అనంత పావన్ కుమార్ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు జనరల్ సెక్రటరీలు చందు ముదిరాజ్ రజిత రెడ్డి తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ కార్యకర్తలు, మహిలా మోర్చా, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.ఈ తిరుకళ్యాణ మహోత్సవం భక్తి, ఐక్యత, సామూహిక భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది.

## కమ్యూనిస్టులు ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదు

– సిపిఐ పాటల సిడి ఆవిష్కరణ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి



**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 14:**
కమ్యూనిస్టులంతా ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదని, ఇందుకు కలిసికట్టుగా ముందుకు సాగుదామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి వామపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. ఈనెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ శత వసంతాల ప్రస్థానం సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయిత సంఘం (అరసం) ఆధ్వర్యంలో కవి గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ రచించిన " చలో ఖమ్మం" ఆరు గీతాలతో కూడిన సిడిని పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో బుధవారం అరసం కార్యనిర్వాహక కార్యదర్శి కెవిఎల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప రెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రముఖ సినీ దర్శకులు బాబ్జీ, పాటల రచయిత గడ్డమీది చంద్రమోహన్ గౌడ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లీ ఉల్లా ఖాద్రీ, అరసం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు సుదర్శన్, ప్రజానాట్య మండలి నాయకులు పి. వెంకటచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ నాడు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ, ప్రజా సంఘాలు సముచిత స్థానాన్ని పోషించారని పేర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్న నినాదంతో మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని, ఆ తర్వాత దేశ అభివృద్ధిలో ప్రజల ఆర్థిక స్వావలంభన కోసం సంక్షేమ పథకాల అమల్లో కూడా పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ ఉద్యమ చరిత్రతో గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ పాటలను రచించడం అభినందనీయమన్నారు. కందిమళ్ల ప్రతాప రెడ్డి మాట్లాడుతూ అక్షర జ్ఞానం లేని ప్రజల్లో తమ పాటలు, రచనల ద్వారా చైతన్యం నింపిన ఘన చరిత్ర ఇప్టా, ప్రజానాట్య మండలిదేనని అన్నారు. ఈ దేశంలో సినీ రంగం వెల్లుగోందడానికి ఇప్టానే కారణమని ఆయన తెలిపారు. కవులు కళాకారులు తమ పాటలు, రచనల ద్వారా ప్రజలను మరింత చైతన్యపర్చేవిధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాబ్జీ మాట్లాడుతూ కొంత మంది దోపిడీదారులకు, పెట్టుబడిదారులకు నిలయమైన సినీ రంగంలో నిలదొక్కుకుని మొక్కవోని దీక్షతో తనకు పోరాటం చేసే శక్తిని ఇచ్చింది ప్రజానాట్యమండలేనని అన్నారు. కార్యక్రమంలో గాయకులు డాక్టర్ సూర్యప్రకాశ్, ఆరెల్లి రవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

– ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందించిన దాత్రి నాథ్

**తెలంగాణ తెలుగు విలువ ప్రతినిధి శేరిలింగంపల్లి**







సంక్రాతి పర్వదిన ఉత్సవాలలో భాగంగా మదీనాగూడ విలేజ్ లో స్థానిక నాయకుడు జీడిగింజల వెంకటేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హఫీజ్ పేట్ యువనాయకులు ధాత్రీనాథ్ గౌడ్ వారి సతీమణి సింధు ముఖ్య అతిథులుగా పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు, అలాగే పోటీలో పాల్గొన్న దాదాపు 50 మంది పోటీదారులందరికి ప్రోత్సాహక బహుమతులను ధాత్రీనాథ్ గారు మరియు సింధు గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టయ్య ముదిరాజ్, మల్లేష్ యాదవ్, జంగయ్య, జనార్దన్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, బాబూమోహన్ మల్లేష్, అశోక్ గౌడ్, బీరప్ప, రమేష్, బాలరాజ్,ఎల్లారావు, రవి వద్దిరాజ్ మరియు ఆశ తదితరులు పాల్గొన్నారు.

# పిండివంటల ఘుమఘుమలు







**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 14:**
సంక్రాంతి అంటేనే పిండివంటల ఘుమఘుమలు నోరూరిస్తుంటాయి. నగరంలో గాలిపటాలు ఎగురవేయడంతో పాటు ఇంట్లో తయారు చేస్తున్న పిండివంటలతో సంక్రాంతి పండుగ ఎంతో హుషారుగా నిర్వహిస్తుంటారు. కాలక్రమంలో రెడీమేడ్ పిండివంటలు అందుబాటులోకి రావడంతో క్షణాల్లో కొనుగోలు చేస్తూ పండుగలు చేసుకుంటున్నారు. మరికొందరి ఇంట్లో తయారీకి సిద్ధమైపోయారు. ఈ నేపథ్యంలో నోరూరించే తెలంగాణ రుచులు పేరుతో మార్కెట్లో రుచిచూపించడానికి పిండివంటలు సిద్ధంగా ఉన్నాయి. అభిరుచులకు అనుగుణంగా తెలంగాణ రుచుల పిండి వంటలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. తెలంగాణ పిండివంటలు ముందస్తు ఆర్డర్లు ఇచ్చి తెచ్చుకుంటున్నారు. దీనికితోడు తెలంగాణ పిండివంటలను వినియోగదారులకు పరిచయం చేస్తుండటంతో ప్రజలు ఆక ర్షితులై ఎంతో మక్కువతో కొనుగోలు చేస్తున్నారు. పండుగకు ప్రత్యేకంగా సకినాలు, అరిసెలు, నువ్వుల లడ్డూలు, పల్లీ చెక్కలు, జంతికలు, చేగోడీలు, బూందీ లడ్డూలు తదితరవి రూ.300-500వరకు కేజీ చొప్పున అందుబాటులో ఉన్నాయి.

**సేల్స్ బాగున్నాయి**

తెలంగాణ పిండివంటలు పండుగల సందర్భంగా విశేషంగా అమ్ము డుపోతున్నాయని, సంక్రాంతి పండుగకు మాత్రం గిరాకీ అధికంగా ఉంటుందని తిలక్ నగర్ లోని తెలంగాణ పిండి వంటలు యజమాని ప్రదీప్ రావు తెలిపారు. పిండివంటలతో పాటు నువ్వుల లడ్డులు, పల్లీ చెక్కలు తదితర పదార్థాల సేల్స్ అధికంగా ఉంటాయి. మార్కెట్లో ఎన్నో విధాల తినే వస్తువులు ఉన్నప్పటికీ సంక్రాంతి పండుగకు మాత్రం పిండివంటలు అధికంగా

## మాజీ ఎమ్మెల్యే "సత్తి" కి సంక్రాంతి శుభాకాంక్షలు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకట రెడ్డి,అనపర్తి):**
వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని పార్టీ యువజన విభాగం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ ఆవరణలో అనపర్తి మండలం కుతుకులూరు కు చెందిన పార్టీ జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు కర్రి వీర్రాఘవరెడ్డి, గ్రామ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గొలుగూరి సురేందర్ రెడ్డి, ఫ్రెండ్స్ సర్కిల్ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
గురువారం జనవరి 15, 2026

# సంక్రాంతి ఒక ప్రాంతానికి చెందిన పండుగ కాదు

**- ప్రాచీన కాలంలో అఖండ భారతదేశవ్యాప్తంగా కొనసాగిన పర్వదినం**
**- వ్యవసాయ సమాజాలు పాటించిన ఒక కాలసూచక సంస్కృతి.**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి: జనవరి,14.**
సూర్యుని చలనం...ఋతువుల మార్పు...పంట కోత పూర్తయ్యే సమయం మూడింటి ఆధారంగా భారత ఉపఖండంలోని రైతు సమాజాలు ఈ కాలాన్ని ఒక ముఖ్యమైన మార్పుగా గుర్తించాయి. అందుకే సంక్రాంతి మొదట మతపండుగ కాదు... ప్రాంతీయ పండుగ కాదు, వ్యవసాయ కాలాన్ని గుర్తించే సామూహిక పర్వదినంగా జరుపుకుంటున్నాము అనేది నిజం.
సాధారణ శక పూర్వం 3వ శతాబ్దం వరకు ఈ దశలో ఋతువుల మార్పు సూర్యుని దిశ పంటకాల అనుభవం వ్యవసాయ సమాజాల కు ప్రత్యక్షంగా తెలిసిన వాస్తవాలు.
ఆ కాలంలో సంక్రాంతి అనే పేరు లేదు. పండుగ రూపం లేదు, పంట కోత ముగిసిన కాలాన్ని గుర్తించే సహజ కాలసూచిక మాత్రమే. సాధారణ శకం 1టి నుండి 3వ శతాబ్దాలు ముగిసే సరికి వ్యవసాయ ఉత్పత్తి పెరగడంతో పంట కోత అనంతరం



సామూహిక భోజనాలు...గ్రామ సమావేశాలు... విశ్రాంతి కాలం స్పష్టంగా కనిపించాయి ఇక్కడే సంక్రాంతి ఒక తేదీగా కాకుండా ఒక ఆనంద కాలంగా మారింది. సాధారణ శకం 4 నుండి 6వ శతాబ్దము మధ్యకాలం లో గ్రామీణ సమాజ నిర్మాణం బలపడింది. గృహ కేంద్రిత జీవితం కుటుంబ ఆధారిత ఆచారాలు, పంట అనంతర కృతజ్ఞత భావం సామాజిక రూపం దాల్చాయి. భోగి తరహా శుభ్రత, పాతదాన్ని వదిలే భావనలు ఈ దశలో ఆచారాలుగా స్థిరపడ్డాయి.
సాధారణ శకం 7 నుండి 9వ శతాబ్దాల మధ్యలో వ్యవసాయం లో పశువుల పాత్ర కీలకమైంది.
ఎద్దులు, ఆవులు సాగుకు ఆధారం కావడంతో పశువులకు గౌరవం ఇచ్చే ఆచారాలు ఏర్పడ్డాయి. ఇక్కడే కనుమ తరహా పశువులకు పండుగల భావన బలపడింది. సాధారణ శకం 10 నుండి 13వ



శతాబ్దాలు ఈ కాలానికి వచ్చేసరికి
భోగి.. సంక్రాంతి.. కనుమ అనే క్రమం భారత ఉపఖండంలోని అనేక వ్యవసాయ ప్రాంతాల్లో స్థిరపడింది. ఇది రాజ్యాలు సృష్టించిన పండుగ కాదు. గ్రామీణ ప్రజల జీవన అనుభవాల నుంచి పుట్టిన సంస్కృతిగా చెప్పవచ్చు దేశ వ్యాప్తంగా సంక్రాంతి పేర్లు మాత్రమే మారుతాయి, మూలం ఒక్కటే ఒకే వ్యవసాయ కాలం, ఒకే సూర్య చలనం కానీ ప్రాంతాను సారం పేర్లు మారాయి. తెలుగు ప్రాంతాలు సంక్రాంతి, తమిళ ప్రాంతం పొంగల్, కేరళ మకరవిళక్కు, కర్ణాటక సంక్రాంతి, పంజాబ్ లోహ్రీ, హర్యానా, హిమాచల్ రాష్ట్రాల్లో లోహ్రీ, అస్సాం నందు భోగాలి బిహు, పశ్చిమ బెంగాల్ పౌష్ సంక్రాంతి, ఒడిశా మకర మేళా, బిహార్ తిల్కుట్ సంక్రాంతి, మహారాష్ట్ర మకర సంక్రాంతి, గుజరాత్ ఉత్తరాయణ్ పర్వదినాలుగా జరుపు కుంరున్నారు.



పేర్లు వేరైనా అర్థం ఒక్కటే పంట కోత ముగిసిన ఆనంద కాలం. ప్రాంతీయ తేడాలు ఎందుకు వచ్చాయి? పొడి భూములు, వర్షాధార నేలలు వ్యవసాయం, అనిశ్చిత దిగుబడి ఉన్న ప్రాంతాల్లో సంక్రాంతి కుటుంబ స్థాయిలోనే పరిమితమైంది. నది ఆధారిత సాగు సమృద్ధిగా నీరు విరివిగా పంటలు ఉన్న ప్రాంతాల్లో
సంక్రాంతి గ్రామ పండుగగా సామూహిక ఉత్సవంగా మారింది.
ఇది మత పరమైన తేడా కాదు. ఇది వ్యవసాయ వాస్తవికం అని భావించాలి. కోడిపందాల ఎప్పుడు, ఎందుకు వచ్చాయి..? కోడిపందాలు మతాచారం కాదు పురాణ సంప్రదాయం కాదు. ఇది పంట కోత అనంతరం గ్రామీణ వినోద సంస్కృతి గా పరిగణలోకి తీసుకోవాలి. సాధారణ శకం 10 నుండి 12వ శతాబ్దాల మధ్యలో పంట పని పూర్తయ్యాక యువకుల కు శారీరక పోటీలు గ్రామాలకు వినోదం సామూహిక సమావేశాలు, కుస్తీ పోటీలు మొదలైంది. ఈ దశలో జంతువుల మధ్య పోటీలు గ్రామస్థాయి పందాలు సంక్రాంతి కాలంతో అనుసంధానంగా మారాయి. సంక్రాంతి రోజునే ఎందుకు అంటే అందరూ ఊరిలో ఉంటారు. డబ్బు చేతిలో ఉంటుంది, పని ఒత్తిడి ఉండదు గ్రామం మొత్తం ఒకేచోట చేరుతుంది. అందుకే కోడిపందాలు సంక్రాంతి కాలానికి స్థిరంగా అంటుకున్నాయి. ముఖ్యంగా వరి సాగు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో ఇవి పెద్ద సామాజిక ఈ వెంట్లుగా మారాయి. సంక్రాంతి ఒక ప్రాంతపు పండుగ కాదు ఒక మత పరమైనది అసలే కాదు. ఇది సూర్యుని చలనం, భూమి ఇచ్చిన దిగుబడి, రైతు శ్రమ, ఈ మూడింటి మధ్య ఉన్న సహజ సంబంధానికి ప్రతీక. సనాతన ధర్మంలో సంక్రాంతి పండుగను ప్రకృతి ప్రసాదించిన ధాన్యమును లక్ష్మి దేవత గా శతాబ్దాల వ్యవసాయ వల్ల పుట్టిన భారతదేశపు కాలము నాటి సంస్కృతిగా ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నాము. అని గ్రహించాలి.

# ప్రాచీన నాగరికత కలిగిన దేశం భారతదేశం.

**- ఎంపీ ఈటల రాజేందర్**
**- భావితరాలకుపండుగలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.**
**- ప్రకృతిని ఆరాధించే సంస్కృతి...**
**- బిల్డింగ్ పైన కరెంటు తీగలకు, స్తంభాలకు దూరంగా ఉండండి. ..**
**- చైనా మాంజ ఎట్టి పరిస్థితుల్లో వాడకండి.**







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.శామీర్ పేట నివాసంలో కైట్ పంపిణీ చేసి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ప్రపంచంలోనే ప్రాచీన నాగరికత కలిగిన దేశం భారతదేశం.ప్రకృతిని ఆరాధించే సంస్కృతి మనదేశంలో మాత్రమే ఉంది.పూలను పూజించే పండుగ మన బతుకమ్మ.సంక్రాంతి చలికాలంలో వస్తుంది.ఈ కాలానికి అనుగుణంగా వంటలు ఉంటాయి.ఐక్యత మానవసంబంధాలు పరిపుష్టి కావడంలో.. మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించడంలో ఈ పండుగలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.పతంగ్ లు ఎగురవేస్తారు.వారందరికీ సూచన.. జాగ్రత్తగా ఉండండి.బిల్డింగ్ పైన కరెంటు తీగలకు, స్తంభాలకు దూరంగా ఉండండి. ప్రమాదాలు జరగకుండా చూసుకోండి.చైనా మాంజ ఎట్టి పరిస్థితుల్లో వాడకండి. పండుగంటే సంతోషంగా జరుపుకోవాలని ప్రమాదాలను కొని తెచ్చుకోకూడదు.

# సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులకు రైతుబంధు వెంటనే విడుదల చేయాలి

**తెలుగు వెలుగు జనవరి 14**
ఉచిత పథకాలతో ప్రజలు సోమరులయ్యే ప్రమాదం తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వడ్ల కృష్ణ సంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది మన రైతులే. పంటల కోత, పండుగ సంబరాలు, కుటుంబ సమైక్యత -- ఇవన్నీ రైతు జీవితానికి ప్రతీకలు. అయితే ఈ సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతుబంధు నిధులను విడుదల చేయకపోవడం పట్ల రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. భారతదేశం అనేది గ్రామాల సమాహారం. గ్రామాల అభివృద్ధి అంటే రైతుల అభివృద్ధే. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు నిధులను సకాలంలో విడుదల చేయడంలో విఫలమవుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో ఉచిత



బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు వంటి ఉచిత పథకాలు అమలు చేయడం వల్ల ప్రజల్లో సోమరితనం పెరిగే ప్రమాదం ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు గౌరవ శ్రీ వడ్ల కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను ఉచితాలపై ఆధారపడేలా కాకుండా, రైతుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రైతుల కష్టాన్ని గుర్తించి వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలని, రైతుల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలని వడ్ల కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మనస్పూర్తిగా విజ్ఞప్తి చేశారు. రైతు ఆనందమే రాష్ట్ర అభివృద్ధి అని, రైతుల సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు.
**-- తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం**
**అధ్యక్షులు**
**వడ్ల కృష్ణ**

## మాజి మంత్రి శాసనసభపక్ష ఉప నేత డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఈరోజు జహీరాబాద్ లో శాసనసభ్యుడు కొనింటి మాణిక్ రావు.సంగారెడ్డి శాసనసభ్యుడు చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఇతర నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

1).అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు.
తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పాలనలో క్రాంతి రావాలి అని,
అన్నదాతలను ఇబ్బందుల పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు యూరియా అందడం లేదని,రుణమాఫీ చేయకుండా అప్ల మీదకాంగ్రెస్ ప్రభుత్వం పడ్డదని అన్నారు.
2).రైతు బంధు ఇంకా ఇవ్వలేదని, రుణమాఫీ సగమే చేశారని, కాంగ్రెస్ పాలనలో ట్రాఫిక్ చలన్ల పేరున రేవంత్ రెడ్డి ప్రజల బ్యాంకు అకౌంట్ల నుంచి డబ్బులను ఆటో డెబిట్ చేస్తున్నాడని,సైబర్ నెరగాళ్ల కు రేవంత్ రెడ్డికి ఎం తేడా అని ప్రశ్నించారు.
3).కాంగ్రెస్ జూటా సర్కార్ - లూటీ సర్కర్ అని అభివర్ణించారు.
మూడు సంవత్సరాలు గడిచినా, మూడు సంక్రాంతులు వచ్చినా ఒక్క జాబ్ క్యాలండర్ రాలేదన్నారు.



4).ఎన్నికలు వచ్చినపుడే, ఓట్లు కోసం చీరలు, రైతు బంధు పంపిణి చేస్తున్నారని, ఇప్పుడు ఎన్నికలు లేకపోవడం తో రైతు బంధు ఇవ్వలేదని పేర్కొన్నారు.
5).రేవంత్ రెడ్డి మీడియాను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని, అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం ఏంటని, వాల్లేమైన టెర్రరిస్టుల, ఆర్థిక ఉగ్రవాదుల అని ఇటీవల ఓ ఛానల్ కు చెందిన వారిని అరెస్ట్ చేయడం తగదన్నారు.
6).హైదరాబాద్ సిటీ కమీషనర్ సజ్జనర్ పోలీస్ బుక్ ప్రకారం నడుచుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని సూచించారు.



7). ఓ మంత్రి కుమారుడు పట్ట పగలే భూములను కబ్జా చేసిన కేసు నమోదు చేయలేదని,
కోర్టు సెలవులు ఉన్నప్పుడు హైడ్రా తో కూల్చివేతలు, అర్ధ రాత్రి పోలీసుల దాడులు జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు.
8).జర్నలిస్టుల అక్రమాల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని,అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
చేశారు...

# ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు







**తెలుగు వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
గ్రామీణ కళలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.సంక్రాంతి సందర్భంగా బిక్కవోలు మండలం ఇల్లపల్లి లో టిడిపి నేత తనుకు శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలో విజేతలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బహుమతులు అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి కుమారుడు జనార్ధన్ రెడ్డి ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా రంగాపురం లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలో విజేతలకు ఎమ్మెల్యే నల్లమిల్లి, జనార్ధన్ రెడ్డి బహుమతులు అందజేశారు. నియోజకవర్గ కేంద్రం అనపర్తి అయ్యప్ప స్వామి ఆలయంలో సంక్రాంతి పురస్కరించుకుని అయ్యప్ప స్వామిని బంగారు ఆభరణాలతో అలంకరించిన సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వామిని దర్శించుకున్నారు.మండల టిడిపి అధ్యక్షులు, అనపర్తి సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), ఇంకా పలువురు కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓరుగల్లు కోటలో ఘనంగా భోగి మంటలు

**-ఉత్సాహంగా పాల్గొన్న నగర ప్రజలు**
చరిత్ర కోట గోడల మధ్య సంక్రాంతి సంబురం మొదలైంది. మంచు కురుస్తున్న వేళ, ఓరుగల్లు లోగిళ్లు భోగి మంటల సెగలతో వేడెక్కాయి. మనసులోని మాలిన్యాలను వదిలించుకోవాలనే సందేశంతో నగరవాసులు భోగి పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజామునే మహిళలు తమ ఇంటి ముందు కళ్లాపి చల్లి, అతి పెద్ద ముగ్గులను తీర్చిదిద్దారు. ముఖ్యంగా ఖిలా వరంగల్, శివనగర్, చింతల్, పుప్పాలగుట్ట, ఆదర్శనగర్, దూపకుంట, బొల్లికుంట, గాడిపల్లి గ్రామాలతో పాటు నగరంలోని పాతబస్తీలలో గొబ్బెమ్మల సందడి ప్రత్యేకంగా కనిపించింది. పసుపు కుంకుమలతో అలంకరించిన గొబ్బెమ్మల మీద నవధాన్యాలు చల్లి ప్రకృతిని పూజించడం విశేషం. నగరంలోని అపార్ట్‌మెంట్ కల్చర్‌లోనూ సంప్రదాయం వెల్లివిరిసింది. అపార్ట్‌మెంట్ వాసులంతా సామూహికంగా భోగి మంటలు వేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాత కాలపు ఆచారాలను నేటి తరానికి పరిచయం చేస్తూ, హరిదాసుల కీర్తనల మధ్య గడిపిన క్షణాలు అలరించాయి. ఎ÷-లాస్టిక్, టైర్ల వంటి హానికర వస్తువులను మంటల్లో వేయకుండా, కేవలం పిడకలు, చెక్క ముక్కలతో 'పర్యావరణ హిత భోగి'ని జరుపుకోవడం విశేషం. కులమతాలకు అతీతంగా బస్తీల్లో అందరూ కలిసి భోగి మంటల దగ్గర ఆత్మీయ ఆలింగనం చేసుకొన్నారు.

# భరత్ నగర్ హరిహార క్షేత్రంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం...

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
భరత్ నగర్ కాలనీలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ దైవిక కార్యక్రమానికి తూము శైలేష్ కుమార్ దంపతుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృప కటాక్షాలకు పాత్రులైనారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించి వేద పండితుల ఆశీర్వచనములతో ఆశీర్వదించారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం నింపే పవిత్ర కార్యక్రమమని అన్నారు. ఇలాంటి దైవిక ఉత్సవాలు సమాజంలో శాంతి, సద్భావన,



ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాలలో నిర్వహించబడుతున్న ఉత్సవాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.
భరత్ నగర్ కాలనీలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం భక్తులకు ఆధ్యాత్మిక ఆశ్రయంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని



విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, నిర్వాహకులు మరియు భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి ని శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

సంక్రాంతి వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. పంటలు ఇళ్లకు చేరే సందర్భంగా తెలుగు ప్రజలు భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ పండుగలు మన తెలుగు ప్రజల ఘనమైన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెబుతున్నాయ న్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు పాడిపంటలు, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.భోగి మంటలు వేసే,పతంగులు ఏగురవేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర యువతకు హితవు పలికారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవలసింది గా ఎంపీ వద్దిరాజు కోరుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాసులతో పాటు దేశం నలుమూలల, విదేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఉర్దూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం ఫహీం ఖురేషీని కలిసింది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఏ. మాజిద్ నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం టీఎంఆర్ఐఎస్ వైస్ చైర్మన్, ప్రెసిడెంట్ మహ్మద్ ఫహీం ఖురేషీని కలుసుకుని, ఉర్దూ జర్నలిస్టులు ఎదుర్కొంటు న్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు. ఈ బృందంలో ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ మొయినుద్దీన్‌తో పాటు ఇతర ముఖ్య పదాధికారులు పాల్గొన్నారు. జీఓ నంబర్ 252 ఉర్దూ జర్నలిస్టులకు నష్టదాయకమని, గతంలో ఉన్న జీఓ 239 కంటే మరింత అన్యాయంగా ఉందని, దీనిలో తక్షణ సవరణలు అవసరమని వారు తెలిపారు. ఉర్దూ పత్రికలకు ఎటువంటి షరతులు లేకుండా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని, చిన్న పత్రికలకు కమిషనర్ ఇన్ఫర్మేషన్ హాజరు సర్టిఫికెట్ ఆధారంగా జిల్లాల్లో కూడా కార్డులు ఇవ్వాలని కోరారు. ఫ్రీలాన్స్ మరియు సీనియర్ జర్నలిస్టుల కోసం నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఉర్దూ రెండవ అధికార భాషగా ఉండగా, ఉర్దూ మాట్లాడేవారి జనాభా సుమారు 15 శాతం ఉందని, అదే నిష్పత్తిలో ఉర్దూ పత్రికల సర్క్యులేషన్ ఉంటుందని తెలిపారు. అయినప్పటికీ, ప్రభుత్వం 85 శాతం తెలుగు పత్రికల సర్క్యులేషన్ ప్రమాణాలను ఉర్దూ పత్రికలపై వర్తింపజేయడం అన్యాయమని పేర్కొన్నారు. అందువల్ల ఉర్దూ పత్రికలను సర్క్యులేషన్ నిబంధనల నుంచి మినహాయించాలని కోరారు. డిజిటల్ మీడియాకు అక్రెడిటేషన్ కార్డుల జారీకి అత్యంత కఠినమైన నిబంధనలు విధించారని, వీటిలో సవరణలు అవసరమని, వ్యూస్, సబ్స్క్రైబర్ల సంఖ్యను తగ్గించాలని సూచించారు. న్యూస్ ఏజెన్సీలకు టర్నోవర్ పరిమితిని 10 లక్షల నుంచి 1 లక్షకు తగ్గించాలని కోరారు. కేబుల్ టీవీ ఛానళ్లకు జిల్లాల్లో కార్యాలయం, స్టూడియో, న్యూస్ రూమ్ తప్పనిసరి నిబంధనను తొలగించాలని, అక్రెడిటేషన్ కార్డ్ కమిటీ సమావేశాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా నిర్వహించాలని, చిన్న పత్రికలు, కేబుల్ టీవీలకు మొదటి సమావేశంలోనే కార్డులు మంజూరు చేసే విధంగా విధానాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ఫహీం ఖురేషీ, ఫెడరేషన్ ప్రస్తావించిన జీఓ లోని లోపాలు, అన్యాయాల ను సరిదిద్దేందుకు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రికి తెలియజేస్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నాయకులు అబ్దుల్ మొహ్సిన్, మహ్మద్ ఫారూక్, సీనియర్ జర్నలిస్టు షాహిద్ ఖురేషీ, అబు ఎయిమల్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ ఖోఖో టీం కెప్టెన్ ప్రియాంక ఎంగిలి ని కలిసిన 47వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ విజయ్ కుమార్



తెలుగు వెలుగు కాజీపేట, జనవరి 14

కాజీపేట రైల్వే స్టేడియంలో అట్టహాసంగా జరుగుతున్న 58వ జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇండియన్ ఉమెన్స్ ఖోఖో టీమ్ కెప్టెన్ ప్రియాంక ఎంగిలిని, బుధవారం 47వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెప్టెన్ ఎంగిలికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ స్కిల్ అకాడమీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది.

ఇంటర్మీడియట్ పాస్, ఇంజనీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు, అలాగే వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చు. వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో విద్యార్థులు మరియు పని చేసే నిపుణులను అధునాతన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే లక్ష్యం. అకాడమీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఽ మెషిన్ లెర్నింగ్‌లో డిప్లొమా, పిజి డిప్లొమా మరియు మాస్టర్ ప్రోగ్రామ్‌లను అందిస్తోంది. శిక్షణ ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. తర్వాత పరీక్షలు ఉంటాయి. విజయవంతమైన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆమోదించిన సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి.

కోర్సుల వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, ఇంజనీరింగ్, మీడియా, మార్కెటింగ్, ప్రభుత్వం, రక్షణ, వ్యవసాయం, రిటైల్, గేమింగ్ మరియు విద్య వంటి రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుండటంతో, నైపుణ్యం కలిగిన ఏఐ నిపుణులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ థింక్ ట్యాంక్ అయిన నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, రాబోయే ఐదు సంవత్సరాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా 40 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని భావిస్తున్నారు. ఈ కోర్సులు పూర్తి చేసే అభ్యర్థులకు విదేశాలలో అధిక జీతం వచ్చే ఉద్యోగాలు సహా విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఙఙఙ.ఞఅశీఱశ్రీంఎఅశ్రీశ్రీఖఝఎవఎ.అఅ లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం, హైదరాబాద్‌లోని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ 9505800050 ని సంప్రదించండి అని వెంకట రెడ్డి అన్నారు.

# రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

పవిత్రమైన ఈ భోగి, సంక్రాంతి పండుగ తెలంగాణ రాష్ట్ర, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నా నని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భోగి మంటల్లో ఏ విధంగా పాతదనం కాలిపోతుందో... నియోజకవర్గ ప్రజల జీవితంలో కూడా ఆటంకాలన్నీ తొలగిపోయి సకల శుభాలు జరగాలని, మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని ప్రార్థించారు. మనకు, ప్రకృతికి ఉన్న అవినాభావ సంబంధాన్ని సంక్రాంతి పండుగ గుర్తు చేస్తుందని తెలిపారు.

# బీసీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- » నోటీస్ ఇవ్వకుండా అరెస్టు చేయడం దుర్మార్గం
- » ప్రభుత్వ విధానాలను మార్చుకోకపోతే.. బీసీ సమాజమంతా తిరగబడుతుంది
- » అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే వదిలిపెట్టాలి
- » బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

బీసీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును బీసీ జేసి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ రిపోర్టర్లు పరిపూర్ణ చారి, సుధీర్ లతో పాటు మరో జర్నలిస్ట్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. మహిళ ఐఏఎస్ ను డీఫేమ్ చేసిన కేసులో.. మంత్రి వార్త వ్యవహారంలో బీసీ జర్నలిస్టులపై ప్రభుత్వం కక్షగట్టి అరెస్టు చేసి, ఇప్పటివరకు అరెస్టు చూపకపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా ఛానల్ యజమాన్యం సీఈవో పైన కూడా కేసులు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నట్లు తెలియ వచ్చిందని, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే బేషరతుగా వదిలిపెట్టాలని, ప్రభుత్వ విధానాలను మార్చుకోకపోతే బీసీ సమాజమంతా తిరగబడుతుందని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు చేసిన జర్నలిస్టులపై ఎలాంటి కేసులు పెట్టకుండ వెంటనే విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ఓరుగల్లు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఓరుగల్లు ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పంటలు ఇళ్లకు చేరే సందర్భంగా తెలుగు ప్రజలు భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నదని తన సందేశంలో ఎంపీ కావ్య తెలిపారు. ఈ పండుగలు మన తెలుగు ప్రజల ఘనమైన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెబుతున్నాయన్నారు. ఓరుగల్లు ప్రజల పాడిపంటలు, భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలన్నారు.

# ఓరుగల్లు ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. బిఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది గుర్రాల వినోద్ కుమార్ ఓరుగల్లు ప్రజలకు, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పంటలు ఇళ్లకు చేరే సందర్భంగా తెలుగు ప్రజలు భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నదని తన సందేశంలో వినోద్ కుమార్ తెలిపారు. ఈ పండుగలు మన తెలుగు ప్రజల ఘనమైన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెబుతున్నాయన్నారు. ఓరుగల్లు ప్రజల పాడిపంటలు, భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లి విరియాలని వినోద్ కుమార్ ఆకాంక్షించారు. ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని, ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆశలు, ఆశయాలు నెరవేరాలని బిఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ మనసారా ఆకాంక్షించారు.

# రాష్ట్ర, ఓరుగల్లు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సంఘ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి రాష్ట్ర, ఓరుగల్లు ప్రజలకు, క్రీడాకారులందరికీ సంక్రాంతి పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి అనేది రైతుల పండుగ, ఐక్యతకు ప్రతీక, కుటుంబ బంధాలను మరింత బలపరిచే మహోత్సవం. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి, ప్రతి కుటుంబం సుఖశాంతులతో కళకళలాడాలని అన్నారు. రైతులు పండించిన పంటలు మంచి ఫలితాలను ఇవ్వాలని, రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, అభివృద్ధి, సమృద్ధి కలగాలని ఆయన ఆకాంక్షించారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ, యువత సాంస్కృతిక విలువలను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆశలు, ఆశయాలు నెరవేరాలని కోరుకుంటూ మరోసారి రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.క్రీడాకారులకు శుభాకాంక్షలు.. ఈ సంక్రాంతి పండుగ క్రీడాకారుల జీవితాల్లో కొత్త ఉత్సాహం నింపాలని, వారు మరిన్ని విజయాలు సాధించాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, యువత క్రీడల్లో ముందుకు సాగుతూ రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఓరుగల్లు ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన విశ్వకర్మ సంఘం నేత మురళీ



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 14

సంక్రాంతి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని మురళీ కృష్ణ సామిల్ ఽ టింబర్ డిపో, మురళీకృష్ణ ప్లైవుడ్, హార్డ్‌వేర్ ఽ టూల్స్ మర్చంట్ ప్రొప్రైటర్, విశ్వకర్మ సంఘం నాయకులు శంక పెల్లి మురళీ ఓరుగల్లు ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పంటలు ఇళ్లకు చేరే సందర్భంగా తెలుగు ప్రజలు భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నదని తన సందేశంలో శంకపెల్లి మురళీ తెలిపారు. ఈ పండుగలు మన తెలుగు ప్రజల ఘనమైన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెబుతున్నాయన్నారు. ఓరుగల్లు ప్రజల పాడిపంటలు, భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లి విరియాలని మురళీ ఆకాంక్షించారు. ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని మురళీ మనసారా ఆకాంక్షించారు.

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
గురువారం జనవరి 15, 2026

# ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో BJP రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ చీ.ఎ. సుభాష్ గారి మీడియా సమావేశం -**

హైదరాబాద్ జనవరి 14 తెలుగు వెలుగు

ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ భారతీయ జనతా పార్టీ తరఫున భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.అని చెప్పారు

నిన్న, మొన్న తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కొన్ని తీవ్రమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన పరిణామాలపై ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన అవసరం ఉంద ని భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మనం రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆ రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలు ఉన్నాయని స్పష్టంగా చెబుతుంది. అవి -- కార్యనిర్వాహక వ్యవస్థ , శాసనసభ , న్యాయవ్యవస్థ మరియు మీడియా (వీవఎఖు). ఈ నాలుగు స్తంభాల పైనే భారతదేశ ప్రజాస్వామ్యం నిలబడి ఉంద ని తెలిపారు 2047 నాటికి, అంటే స్వాతంత్ర్యానికి 100 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి, భారత్ ప్రపంచంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ గారు “వికసిత్ భారత్–2047” అనే దృష్టిని ముందుకు తీసుకెళ్తున్నారు. అదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా పలు వేదికలపై వికసిత్ భారత్‌లో భాగస్వాములమని చెబుతున్నారు. కానీ మాటలకూ, పనులకు మధ్య పెద్ద తేడా స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. మీడియా ఎవరికి తొత్తు కాదు. ప్రభుత్వం తప్పు చేస్తే ప్రజలకు తెలియజేయడం, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడం మీడియా యొక్క ప్రాథమిక బాధ్యత. తెలంగాణలో అనేక తెలుగు ఛానల్స్, ప్రింట్ మీడియా, జాతీయ మీడియా, సోషల్ మీడియ కలిసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నాయ ని అన్నారు

అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎందుకో



ప్రత్యేకంగా ఒక ఛానల్, ముఖ్యంగా చీఎ పట్ల ద్వేషభావం కనిపిస్తోంది. ఒక ఛానల్ బీజేపీకి దగ్గరగా ఉందని, లేదా ప్రధాని మోదీ గారికి అనుకూలంగా ఉందని భావించి టార్గెట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. అని

నిన్న, మొన్న జరిగిన సంఘటనలు చూస్తే --- “దొంగ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు” అన్న సామెత గుర్తుకు వస్తోంది. కాంగ్రెస్ పార్టీలోనే అంతర్గత కలహాలు తీవ్రంగా ఉన్నాయి. ఒకవైపు ఖమ్మం బ్యాచ్, మరోవైపు నల్గొండ బ్యాచ్. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు--- ఎవరు ఎప్పుడు రేవంత్ రెడ్డి గారిని కింద పడేయాలా అన్న ఆలోచనతో మాస్టర్ ప్లాన్లు వేస్తున్నారు. ఈ లోపలే లీకులు మీడియాకు ఇస్తున్నారు.

ఈ లీకుల మూలంగా వచ్చిన వార్తలపై అసహనం చెందిన ప్రభుత్వం, మీడియాను భయపెట్టే ప్రయత్నం చేస్తోంది. దానికి పరాకాష్టగా నిన్న ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అరెస్టు చేశార ని మండిపడ్డారు

చీఎ ఇన్‌పుట్ ఎడిటర్ శ్రీ దొంతు రమేష్ గారిని కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తున్న సమయంలో, ఎయిర్‌పోర్ట్‌లోనే అరెస్ట్ చేయడం అత్యంత దారుణం. కుటుంబ సభ్యుల సమక్షంలో ఇలా అరెస్టు చేయడం మానవత్వానికీ, ప్రజాస్వామ్యానికీ విరుద్ధం.

అలాగే చారి గారు, సుధీర్ గారు వంటి సెక్రటేరియట్, సీఎం బీట్ జర్నలిస్టులను కూడా అరెస్టు చేయడం వెనుక స్పష్టమైన రాజకీయ ప్రతీకార ధోరణి కనిపిస్తోంది. వారికి సమాచారం ఉందన్న కారణంతోనే ఈ చర్యలు చేపట్టారని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆరోపిస్తోంద ని అన్నారు

ప్రజాస్వామ్యంలో ఎవరికైనా అరెస్ట్ చేయాలంటే ముందుగా నోటీసులు ఇవ్వాలి. విచారణకు పిలవాలి. ఇది కనీస న్యాయ ప్రక్రియ. కానీ ఇక్కడ ఒక్క నోటీసు లేకుండా, రాత్రి వేళ అరెస్టులు చేయడం చూస్తే---మనం పాకిస్తాన్‌లో ఉన్నామా? శ్రీలంకలో ఉన్నామా? అనే సందేహం కలుగుతోంది.

ఇది ఎమర్జెన్సీ కాలం కాదు. కానీ కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ కాలంలో మీడియాను ఎలా అణిచివేసిందో, ఇప్పుడు అదే చరిత్రను మళ్లీ తిరగరాస్తోంద ని అన్నారు

ఇది కేవలం ఒక ఛానల్‌పై ప్రతీకారం కాదు. మిగతా జర్నలిస్టులందరికీ హెచ్చరికగా ఈ చర్యలు తీసుకున్నారని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం చేస్తే ఇలాంటి గతి పడుతుందనే భయాన్ని సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని

ఇప్పటికే మరో ఛానల్‌పై కూడా రైడ్ జరిగిందన్న సమాచారం వస్తోంది. ఇది పూర్తిగా అన్డెమోక్రటిక్ ప్రవర్తన. రాజ్యాంగ పుస్తకం చేతిలో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ గారి పార్టీ నుంచి ఇలాంటి చర్యలు రావడం తీవ్రంగా ఖండిస్తున్నాం.అని చెప్పారు

ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలి. డీజీపీ స్థాయిలో విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే దీజీూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు.

భారతీయ జనతా పార్టీ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఎప్పుడూ అండగా నిలుస్తుంది. మీడియాపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతామని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం.

ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నవారు:
గంగాపురం వెంకట్ రెడ్డి
అధికార ప్రతినిధి, దీజీూ తెలంగాణ.
కప్పర ప్రసాద్
సీనియర్ జర్నలిస్ట్ ఒ దీజీూ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అర్ధరాత్రి ntv జర్నలిస్టుల అరెస్ట్ ల ఖండన

**జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్..**

హైదరాబాద్ జనవరి 14 తెలుగు వెలుగు

ఇటీవల కొన్ని చానల్స్ లో మంత్రుల మీద, ఉన్నతాధికారుల మీద వ్యక్తిగతంగా ఆధారాలు లేకుండా కించపరిచే విదంగా కథనాలు వచ్చాయ ని ఆ విషయంలో నేను తీవ్రంగా స్పందించాను. అలాంటి వార్తలు వేయడం సమాజానికి మంచిది కాదని ఇలాంటి జరగకూడదని, మంత్రులు, ఐ.ఏ.ఎస్ అధికారులు కావడానికి వాళ్ళు ఎంత కష్టపడ్డారో వారి జీవితాలను ఇలా ప్రసారం చేయడం దుర్మార్గమని నేను చెప్పడం జరిగింద ని తెలిపారు

అయితే ఈ వార్తల నేపత్యంలో అసలు విషయాలు ఏమిటి ఎవరు దీనికి సూత్రధారులు అని తెలుసుకోవడానికి ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒఱ్ వేసి విచారణ కు ఆదేశాలు.ఇచ్చారు. ఇది మంచిదే.. సిట్ కూడా సజ్జన్నార్ లాంటి సీనియర్ అధికారి తో వేయడం వల్ల నిజాలు బయటకు వస్తాయ ని చెప్పారు

ఇలాంటి వార్తలు రాయడాన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిందే. ఒక మహిళ అధికారిపై ఇలా వేయడాన్ని ఎవరు సమర్థించారు

కానీ సిట్ అధికారులు ఈ విషయంలో చాలా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నా..అని

అధికారులు ఎవరి మీద అయితే అనుమానం ఉన్నదో ఎవరినైతే మీరు విచారణ చేయాలని అనుకుంటున్నారో వాళ్లకు నోటీసులు ఇచ్చి విచారణ పిలిస్తే చాలా బాగుండేద ని అన్నారు

కానీ పండుగ పూట సీనియర్ జర్నలిస్ట్ లను విచారణ పేరుతో మధ్యరాత్రి అరెస్టులు చేసి తీసుకెళ్లడం వల్ల ప్రభుత్వం కొంత ఇబ్బందుల పాలు అవుతుంది.. రాష్ట్రంలో జర్నలిస్టులను అరెస్ట్ చేస్తున్నారన్న వార్త ఒక భయాందోళనకు గురి అవుతుంది. ఇది ప్రతిపక్షలకు అస్త్రంగా ఉపయోగేపడే పరిస్థితి ఉంద ని

అందువల్ల సిట్ అదికారులు చాలా కూల్ మైండ్ తో ఒక సంయమనం పాటించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్న.. అటు అధికారులకు న్యాయం జరగాలి...ఇలాంటివి మళ్ళీ జరగకుండా చూడాలి..అదే సమయంలో భయాందోళనకు గురి కాకుండా చూడాలని ..జగ్గారెడ్డి తెలిపారు

## మత్స్య అభివృద్ధి మరియు స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100 శాతం రాయితీ పై శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..

**కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, శనిగరం సర్పంచ్ లింగంపల్లి లక్ష్మ నారాయణ ,మత్స్య సొసైటీ నాయకులు ,ఇతర అధికారులు , ముఖ్య నేతలు..**

హైదరాబాద్ జనవరి 14 తెలుగు వెలుగు

హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 47 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి..వాటిలో 4144 మంది సభ్యులు ఉన్నార ని అన్నారు

హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 166 చెరువులకు గాను 38 లక్షల 92 వేల చేప పిల్లలు విడుదలకు ప్రణాళికలు వేయగా ఇప్పటి వరకు 26 చెరువుల్లో 26 లక్షల 69 వేల 860 చేప పిల్లలు విడుదల చేయడం జరిగింది.. దీని వ్యయం 46.08 లక్షలు హుస్నాబాద్ నియోజకవర్గంలో 2 చెరువులకు గాను 5 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. దీని వ్యయం 13.58 లక్షలు..శనిగరం రిజర్వాయర్ లో మొత్తం 9.87 లక్షలు ఇందుకు గాను ప్రభుత్వం 17.04 లక్షలు ఖర్చు చేసింద ని తెలిపారు శనిగరం రిజర్వాయర్ లో ఈ సంవత్సరానికి గాను 4.00 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయగా ప్రభుత్వం 1084 లక్షలు ఖర్చు చేయడం జరిగింది..మంత్రి పొన్నం ప్రభాకర్‌అందరికీ భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేయడం జరిగింద ని అన్నారు మత్స్య సంపద ప్రకృతి లో పెరిగేది శరీరానికి ఆరోగ్యానికి చేపలు మంచివ ని చెరువుల్లో ప్రభుత్వమే చేప పిల్లలు ,రొయ్యలు విడుదల చేస్తుంద ని కరీంనగర్ ,హుస్నాబాద్ చెరువులో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు చేప పిల్లలు విడుదల చేశారు..మన చెరువుల్లో రొయ్యపిల్లలు విడుదల చేస్తున్నాం..మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.మనీ తెలిపారు రాజీవ్ రహదారి మెయిన్ రోడ్డు పై ఫిష్ మార్కెట్ పెట్టాలని ప్రతిపాదనలు చేశామని కరీంనగర్ ,గోదావరి ఖని ఇతర జిల్లాల వాళ్ళు హైదరాబాద్ నుండి వచ్చి పోయే వరకు కొనుగోళ్ళు చేస్తార ని స్థల సేకరణ జరగగానే ఇక్కడ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం..బొమ్మ చేపల ఉత్పత్తి కరీంనగర్ కేంద్రంగా ప్రకటించార ని అన్నారు శనిగరం చెరువులో చేప పిల్లలు పెంపకానికి అనువుగా ఉంది.. అక్కడ నుండి పిల్లలు పోయాయని మత్స్య సంపద పై ప్రభుత్వం ఉపాధి కల్పన కు చర్యలు తీసుకుంటుంది.చేప ఉత్పత్తి కేంద్రాల్లో చేప పిల్లలు పెంపకాలు జరుగుతున్నాయి.. ముదిరాజ్, గంగ పుత్రుల కోసం వాకిటి శ్రీహరి తపన పడతార ని అన్నారు ఉత్తర తెలంగాణ లో అయిన కరీంనగర్ జిల్లాల్లో ప్రతి చెరువులో చేప పిల్లలు వేయాలని వరదలకు ముందు వేయడం వల్ల చేప పిల్లలు కొట్టుకుపోతున్నాయి..ప్రతి సంవత్సరం వరదలు పోయిన తర్వాత నే అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాల ని మరింత శ్రమ పడి రాజకీయాలు అతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం.. ఏ సమస్య ఉన్న పరిష్కారం చేసుకుందాం..అని గ్రామాల్లో శానిటేషన్ , గ్రీనరీ ,ప్లాంటేషన్ మీ పరిధిలో ఉన్నవి మీరు చేయండ ని అన్నారు బద్దిపడగ మీదుగా బ్రిడ్జి కూడా వస్తుంది..చేప పిల్లలు,రొయ్యలు మనకి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ఉపయోగపడుతుంద ని అన్నారు

## లిశేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండుగ శు భాకాంక్షలు తెలియచేసిన PAC చైర్మన్ అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి జనవరి 14 తెలుగు వెలుగు

భోగి పర్వదినం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో ాూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ గారి నివాసంలో జరిగిన భోగి వేడుకలలో పాల్గొని భోగి మంటలు వేసిన గౌరవPAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు,ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు, అనాధికారులకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు మరియు ? బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహాల మధ్య భోగి పండగను



జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ భోగి పండుగ ?శు భాకాంక్షలు? తెలియజేసిన ాూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని PAC చైర్మన్ గాంధీ తెలియజేసారు. దక్షణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని, ప్రజలందరు సుఖ సంతోషాలతో చక్కటి వాతావరణంలోఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ ?శు భాకాంక్షలు? తెలియచేస్తున్నాను అని ాూజ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.

# సీపీఎం రాష్ట్ర కార్యదర్శిని కలిసి




**అభినందనలు తెలియజేసిన ఫాబ్‌సిటీ నిర్వాసితులు**

హైదరాబాద్ జనవరి 14 తెలుగు వెలుగు

సీపీఎం నాయకత్వంలో పోరాడి విజయం సాధించుకున్న రావిరాల–జన్నాయిగూడెం ఫాబ్‌సిటీ భూ నిర్వాసితులు ఈ రోజు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని కలిసి అభినందించారు. దశబ్దాలుగా పోరాట ఫలితంగా వీరికి ఎకరాకు 150 నుండి 250 గజాల ఇంటిస్థలం వచ్చిందని, భూమికి నష్టపరిహారం, తదితర హామీలు నెరవేరలేదని వాటి అమలుకోసం పోరాటాలు నిర్వహించాలని జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు.

రంగారెడ్డి జిల్లా, రావిరాల – జన్నాయిగూడెంలో 224 మంది రైతుల వద్ద 827 ఎకరాల భూమిని 2004లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫాబ్ సిటీ నిర్మాణ కోసం తీసుకోకున్నది. భూమి పొజిషన్లో ఉన్న వారికి ఎకరాకు 150 గజాలు, భూమి కోల్పోయిన సీలింగ్ రైతులకు ఎకరాకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామన్న హామి అమలు కోసం రైతులు రెండు దశబ్ధాలుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఫాబ్ సిటీలో పారిశ్రామికవేత్తలకు మాత్రం పరిశ్రమల నిర్మాణాలకు అనుమతులిచ్చింది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల రావిరాల ప్రాంత సందర్శన నేపథ్యంలోనే పెద్ద ఎత్తున సీపీఎం ప్రతిఘటన కార్యక్రమాలకు పూనుకోగా, అధికారులు చర్చించి రైతులకు ఇస్తామన్న 150 నుండి 250 గజాల స్థలాల ఉచిత రిజిస్ట్రేషన్, ఇళ్ల స్థలాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందనే ఒప్పందం జరిగింది. నేటికీ నలుగురికి రిజిస్ట్రేషన్స్ కూడా జరిగాయి. ప్రస్తుతం ఒక ఎకరా సుమారు రు.20 కోట్ల విలువ ఉంటుంది. ప్లాటు విలువ కేవలం రు.60లక్షలు మాత్రమే ఉంటుంది. ఇళ్ల స్థలాల సాధన ఒక విజయం మాత్రమేనని జాన్‌వెస్లీ పేర్కొన్నారు.

ప్రభుత్వం సేకరించిన ఇట్టి భూమికి నేటికీ నష్టపరిహారం చెల్లించలేదని, ముఖ్యమంత్రి కాలయాపన చేయకుండా వెంటనే మిగిలిన రైతులందరికీ ప్లాట్ల కేటాయింపుతో పాటు, ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, మిగతా హామీల అమలు ప్రక్రియను పూర్తి చేయాలని జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతులకు, కూలీలకు, పేదలకు ఎక్కడ అన్యాయం జరిగినా పోరాటాల్లో సీపీఐ(ఎం) ముందుంటుందని జాన్‌వెస్లీ పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి రామచందర్, ఆర్ స్వామి, నిర్వాసితుల నాయకుడు నర్సింహ, ప్రశాంత్, నాగేష్, భిక్షపతి, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జె బాబూరావు
ఆఫీస్ కార్యదర్శి

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
గురువారం జనవరి 15, 2026

# పోలింగ్ స్టేషన్‌ల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై పలు రాజకీయ పార్టీల నాయకులతో విస్తృత సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట :జనవరి 14**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌ల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌కు సంబంధించి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన పలు రాజకీయ పార్టీల నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశం ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, ప్రజలకు సౌలభ్యం అనే అంశాలను కేంద్రంగా సాగింది.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని, వాటి ప్రకారం పోలింగ్ స్టేషన్‌ల డ్రాఫ్ట్ జాబితాను రూపొందించడం జరిగిందని తెలిపారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ అనంతరం రాజకీయ పార్టీలు, ప్రజలు, ఓటర్లు ఇచ్చిన సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదుల ఆధారంగా ప్రతి వార్డులోని పోలింగ్ స్టేషన్‌లను మరోసారి పునఃపరిశీలన చేస్తున్నామని స్పష్టం చేశారు.



ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్‌ల స్థానం, ఓటర్లకు దూరం, రవాణా సౌకర్యాలు, భవనాల అనుకూలత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఏ ఒక్క ఓటర్‌కూ అసౌకర్యం కలగకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు.

సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ తమ వార్డులకు సంబంధించిన పోలింగ్ స్టేషన్‌లపై అభిప్రాయాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని పోలింగ్ స్టేషన్‌లు దూరంగా ఉండటం, కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం, భవనాలు అనుకూలంగా లేకపోవడం వంటి అంశాలను



నాయకులు వివరించారు. వాటన్నింటినీ శ్రద్ధగా విన్న కమిషనర్, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పార్టీల నాయకులు లేవనెత్తిన సమస్యలను రెండు నుండి మూడు రోజుల్లోపు ప్రత్యక్షంగా పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన మార్పులు, సవరణలు చేపడతామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సందేహాలకు తావులేకుండా, అన్ని రాజకీయ పార్టీల విశ్వాసాన్ని పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి మాట్లాడుతూ, పోలింగ్ స్టేషన్‌ల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై వచ్చిన అభ్యంతరాలను రికార్డు చేసి, వాటిని జిల్లా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తుది నిర్ణయం తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్ లు పోలింగ్ స్టేషన్‌ల సాంకేతిక అంశాలు, ఓటర్ల జాబితా సంబంధిత వివరాలను సమావేశంలో వివరించారు. సీనియర్ అసిస్టెంట్ వాణి ఎన్నికల విధివిధానాలపై స్పష్టతనిచ్చారు.

ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షులు టంగుటూరు రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకర రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, సాయిని రవి, బొంగోని వీరన్న, సతీష్ రెడ్డి, గాజుల భాస్కర్, శీలం అశోక్, బీఎస్పీ నాయకులు మొగిలయ్య తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు.

మొత్తంగా పోలింగ్ స్టేషన్‌ల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై నిర్వహించిన ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగిందని, ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

# సీఎం కప్ యోగా పోటీలు విజయవంతం చేద్దాం.

– సర్దార్ రవీందర్ సింగ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 14**

చీఫ్ మినిస్టర్ కప్ 2026 లో భాగంగా కరీంనగర్ జిల్లాలో జరిగే యోగా పోటీలను విజయవంతం చేయాలని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ కార్యవర్గ సమావేశం బుధవారం కరీంనగర్ లోని తారక హోటల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేటగిరీలలో క్రీడాకారులను ప్రతిభను గుర్తిస్తూ వారిని ప్రోత్సహించడంలో ఈ సీఎంకప్ పోటీలు దోహదపడతాయన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీల విజయవంతంగా నిర్వాహణలో వివిధ స్థాయిలో అసోసియేషన్ బాధ్యులు భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు జిల్లా క్రీడల అధికారి ప్రత్యేక చొరవ



తీసుకోవాలని కోరారు. జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండే క్రీడాకారులను గుర్తిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు నిర్వహించే సీఎంకప్ పోటీలను అన్ని స్థాయిలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ పోటీలో యోగాకు ప్రాధాన్యతనిస్తూ గ్రామస్థాయి నుండి పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. పిల్లల మొదలు పెద్దల వరకు అందరూ ఈ పోటీలో పాల్గొనేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. అదేవిధంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను సమీక్షించారు. రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలో పతకాల సాధనే ధ్యేయంగా పలు కార్యక్రమాలను జిల్లా కార్యవర్గం రూపొందించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని సమస్త క్రీడా సంఘాలు సీఎం కప్పు వివిధ స్థాయిలలో నిర్వహించుటకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థకు సహకారం అందించాలని కోరినారు, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి స్వరూపాచారి సహాయ కార్యదర్శి ఏ ఆనంద కిషోర్ కోచ్ లు పి మల్లేశ్వరి ప్రవళిక సంపత్ వికాస్ జనగామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు నెలసరి జీతాలు రాకున్నా తాను 14 మంది గ్రామపంచాయతీ కార్మికులకు లక్ష పదివేల రూపాయల జీతభత్యాలనుఅందజేసిన వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఆదర్శ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 14**

మెదక్ జిల్లా వెల్దుర్తి గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి దండెం ఆదర్శ్ గ్రామపంచాయతీ సిబ్బందికి గత రెండు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారి కుటుంబ పోషణ సరిగా చేసుకోలేని వారికి తాను సొంతంగా తాను వారికి ఒక నెల జీతభత్యాలను 14 మంది గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు బుధవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు రాకపోవడంతో సంక్రాంతి పండగను పురస్కరించుకొని తాను వారికి తన సొంతంగా వారికి పండుగ శుభ సందర్భంలో 14 మంది గ్రామపంచాయతీ సిబ్బందికి 9500 రూపాయలుఇవ్వడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా తెలుగు వెలుగు ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ తో మాట్లాడుతూ వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఎటువంటి సమస్యలు ఉన్న తాను ఎల్లవేళలా 24 గంటలు తాను గ్రామపంచాయతీ



పరిధిలో తిరుగుతూ ప్రతి ఒక్క సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను తీర్చే విధంగానే తన పరిపాలన సాగిస్తానని గత ప్రభుత్వ పరిపాలనగా ఉండబోదని తాను భారతీయ జనతా పార్టీ తరపునుండి గెలిచిన అభ్యర్థిని పార్టీ సంసిద్ధాలను పాటిస్తూ కేంద్ర ప్రభుత్వం పరిపాలన ఎలా సాగుతుందో అలాగనితాను కూడా వెల్దుర్తి గ్రామపంచాయతీ ని తీర్చిదిద్దే విధంగానే తనకు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు వెల్దుర్తి గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తల ఆశీస్సులతో తాను ఎల్లవేళల వెల్దుర్తి గ్రామపంచాయతీని అభివృద్ధి చేసే విధంగానేఉంటానని గ్రామంలోని ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తాను ప్రతిపక్ష నాయకులైన వారి సలహాల ద్వారానే ప్రతి ఒక్కరికి న్యాయం చేసి విధంగానే తన



పరిపాలన సాగిస్తానని తాను వయసు చిన్నతనం అయిన కూడా అందరితో కలిసిమెలిసి మామెక్యంగా ప్రేమ ఆప్యాయతతో ఉంటూ అందరి సలహాలు తీసుకుంటానని వెల్దుర్తి గ్రామ ప్రజలే కాకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులైన తనకు సహకరిస్తే మన వెల్దుర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే ప్రయత్నంలోనే ఉంటానని తాను తెలియజేశారు రానున్న రోజుల్లో వెల్దుర్తి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయాలి అంటే గ్రామ ప్రజల సహకారమే కాకుండా ప్రతిపక్ష నాయకుల సహకారం కూడా వారికి ఉండాలని పత్రిక ముఖంగా కోరుతున్నానని వారుతెలియజేశారు వెల్దుర్తి గ్రామ ప్రజలకు ప్రతిపక్ష నాయకులకు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన తెలియజేశారు

# మేదరి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 14:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ ఏరియా మేదరి కుల సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో సుమారు 40 మంది మహిళలు పాల్గొనగా న్యాయ నిర్ణేతగా ప్రముఖ వైద్యనిపుణురాలు లక్ష్మీవాణి వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి రెడ్డి లక్ష్మి, ద్వితీయ బహుమతి పిల్లి చంద్రకళ, తృతీయ బహుమతి లత, కన్సోలేషన్ బహుమతులుగా పిల్లి రాజేశ్వరి, శనిగరపు లతకు



రావడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు కూడా వాటి స్పెషల్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రెడ్డి భాస్కర్, కోశాధికారి బొమ్మిడి రాజనర్సు, కుల సంఘ పెద్దలు ములుమూరి శంకరయ్య, పిల్లి బాపు, రెడ్డి శ్యాంప్రసాద్, రెడ్డి



శ్రీనివాస్, పిల్లి రమేష్, యనమనగండ్ల మధురయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు సులువ సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కొండలో భక్తుల సందడి



**తెలుగు వెలుగు – భీమదేవరపల్లి**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి నీ దర్శించుకోవడానికి బుధవారం భక్తుల సందడి నెలకొంది. ఉచిత, ప్రత్యేక దర్శనాల క్యూలైన్లలో భారీ సంఖ్యలో భక్తులు నిలబడి వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. భక్తులను జాతరకు చేర్చేందుకు వరంగల్, హనుమకొండ, హుజురాబాద్, హుస్నాబాద్ డిపోలో బస్సులు ఎప్పటికప్పుడు తిరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల రైతులు తమ ఎడ్లబండ్లతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కడిపికొండ, దామెర గ్రామస్తులు తమ వీర బోనంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనం సమర్పించారు. జాతరలో రంగురంగుల బొమ్మల దుకాణాలు, రంగుల రాట్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# గ్రామ పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ప్రణవ్...

– ప్రజా ప్రభుత్వంలో అందరికి ఆమోదయోగ్యంగా నిధుల విడుదల..
– గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి.
– నియోజక వర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు..



సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని అంతేకాకుండా ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో కూడా రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్తున్నామని ఇటీవలే సన్నవడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లించామని ఇప్పుడు ఈ నిధులు చెల్లించామని అన్నారు.అలాగే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# కోల్ ఇండియా పోటీలకు వెలుతున్న సింగరేణి కళాకారులకు ఆత్మీయ వీడ్కోలు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 14:**

కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో పాల్గొనడానికి ప్రయాణమవుతున్న ఆర్జి–1, 2 సింగరేణి కళాకారులను ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ కవ్వంపల్లి స్వామి, ఏరియా సూపర్‌వైజర్ హనుమాన్ దాస్ రమేష్, సీనియర్ కళాకారుడు కాసిపాక రాజమౌళి ఆత్మీయంగా అభినందించి వీడ్కోలు పలికారు. బుధవారం గోదావరిఖని సిఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల మందమర్రిలో జరిగిన కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల్లో ప్రథమ బహుమతులు సాధించి, కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన కళాకారులను ఘనంగా సన్మానించారు. లైట్ సాంగ్ విభాగంలో దార సుశీల, మౌతార్గన్ విభాగంలో ఆదిల్ మొహమ్మద్, కవాలి టీమ్ విభాగంలో సాన జలపతి, పులియాల సతీష్ కుమార్, పొన్నాల శంకర్, నోవా శ్యామ్, కనకం రమణయ్య, రాకేష్, రాజారామ్, ప్రేమ్ కుమార్ ఈ నెల 15 నుంచి డబ్ల్యూసీఎల్ నాగపూర్‌లో నిర్వహించనున్న కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో సింగరేణి కళాకారులు ఎన్నో బహుమతులు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారని, కళాకారులను మరింతగా ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. అలాగే ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన లఘుచిత్ర పోటీల్లో జ్యూరీ బహుమతి సాధించిన 'అల వృద్ధాశ్రమములో' లఘుచిత్ర నిర్మాత పులియాల సతీష్ కుమార్ కు, దర్శకుడు చంద్రపాల్ అతిథుల చేతుల మీదుగా అవార్డు మెమొంటోను అందజేశారు. అనంతరం కళాకారులు సీనియర్ కళాకారులు కవ్వంపల్లి స్వామి, కాసిపాక రాజమౌళిని శాలువాలతో ఆత్మీయంగా సత్కరించారు.

# బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు

– తమిళగ వెట్రి కళగం పార్టీ స్పష్టీకరణ

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదని సినీ నటుడు విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం తెలిపింది. పొత్తుల విషయంలో తమ పార్టీ గతంలో తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ఉందని టీవీకే డిప్యూటీ సెక్రటరీ నిర్మల్ కుమార్ తెలిపారు. పొంగల్ రేసులో విడుదలకు సిద్ధమైన విజయ్ 'జన నాయగన్' చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ రాకుండా కేంద్రం అడ్డుపడుతోందనే విమర్శలు రావడం, కరూర్ తొక్కిసలాట ఘటనపై మరోసారి విచారణకు ఈనెల 19న హాజరుకావాలని విజయ్‌కు సీబీఐ సమన్లు పంపిన నేపథ్యంలో టీవీకే తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈనెల 12న విజయ్‌ను సీబీఐ ఆరు గంటల సేపు విచారణ చేసింది . మరుసటి రోజు కూడా విచారణకు రావాలని కోరినప్పటికీ పొంగల్ కారణంగా ఆయన గడువు కోరారు. విచారణ అనంతరం విజయ్ తిరిగి చెన్నైకు చేరుకున్నప్పుడు నిర్మల్ కుమార్ మాట్లాడుతూ, టీవీకే సైద్ధాంతిక వైఖరిలో ఎలాంటి మార్పు లేదని చెప్పారు. తమకు బీజేపీ సైద్ధాంతిక శత్రువని, ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఆ పార్టీతో పొత్తు ఉండదని వెల్లడించారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న అన్నాడీఎంకేతోనూ కలిసేది లేదని తెలిపారు. న నాయగన్ విడుదల కాకుండా కేంద్రం అడ్డుకోవడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే విమర్శించారు.

# ఘనంగా కాట్రావుల పండుగ..

- ఆచారాన్ని కాపాడుకుంటున్న ఆ గ్రామస్తులు



**తెలుగు వెలుగు -హుజురాబాద్:** సంక్రాంతి పండుగ సందర్భంగా వ్యవసాయ బావుల వద్ద రైతులు జరుపుకునే కాట్రావుల పండుగ కనుమరుగై పోతున్న క్రమంలో హుజురాబాద్ మండలం చిన్నపాపయ్యపల్లి గ్రామంలో భోగి రోజు ఈ పండుగను గ్రామ సర్పంచ్ చల్లూరి చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ పండుగను స్థానిక రైతులు ఘనంగా నిర్వఅబశ్రీశ్రీహించారు. ఎడ్లు, పశువులు కనుమరుగవుతున్న క్రమంలో ఈ గ్రామంలో ఉన్న పశువులకు కాట్రావుల పండుగ సందర్భంగా స్నానాలు చేయించి, కొమ్ములకు జాజు పూసి, పూల దండలువేసి తోరణాల కింది నుంచి తోలారు. రైతు జీవితంతో ముడిపడి ఉన్న ఎడ్లకు ఏడాదికి ఒక సారి సంక్రాంతి సందర్భంగా వచ్చే కాట్రావుల పండుగ ఒకప్పుడు ప్రతి గ్రామంలో రైతులు ఘనంగా జరుపుకునేవారు. అప్పట్లో పశువులు, నాగటెద్దులు, పాడిగేదెలతో రైతుల కొట్టాలు కళకళలాడేవి. ఇపుడు కాట్రావుల పండుగను జరుపుకునే రైతులే కరువైన నేపథ్యంలో చిన్నపాపయ్య పల్లి గ్రామంలో ఈ ఆచారాన్ని కాపాడుతూ రైతులు ఆదర్శంగా నిలిచారు. ఇక నుండి ప్రతి ఏటా ఇలాగే కాట్రావుల పండుగను జరుపుకుంటామని స్థానిక రైతులు తెలిపారు. రైతులు ఈ సంప్రదాయిన్ని కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదారంగనాయక స్వామి కళ్యాణోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో బుధవారం సాయంత్రం శ్రీ గోదారంగనాయక స్వామివారి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి కన్యాదాతలుగా రాచకుంట భాను– – క్రాంతి దంపతులు పాల్గొని మాంగలిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేదోక్త పద్ధతిలో కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయాన్ని మామిడి, కొబ్బరి తోరణాలు, రంగురంగుల పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆలయ ఈవో ఎల్. రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి, ఆశీస్సులు పొందారు.

# ముస్లిం షాదీ ఖానా నిర్మాణానికి 80 లక్షలు మంజూరు

- ప్రభుత్వ విప్ ఆదికి కృతజ్ఞతలు తెలిపిన అక్రమ్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని ముస్లిం షాదీఖానా (కళ్యాణ మండపం) భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి రూ.80 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరికి కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను బుధవారం వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అక్రమ్ ఆధ్వర్యంలో ముస్లిం నేతలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్రమ్ మాట్లాడుతూ షాదీఖానా భవన నిర్మాణం ద్వారా పేద, మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలగనుందని, వివాహాలు, శుభకార్యాలు సొంత వేదికలో నిర్వహించుకునే అవకాశం లభించనుందని అన్నారు. పట్టణ ముస్లిం మైనార్టీల తరపున ప్రభుత్వ విప్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# ఐ-ప్యాక్ సంస్థపై ఇడి దాడులు హైకోర్టులో టిఎంసి పిటిషన్ తిరస్కరణ

ఐ–ప్యాక్ సంస్థపై ఇటీవల జరిపిన దాడుల్లో తమ పార్టీ ఫైళ్లు, ఎన్నికలకు సంబంధించిన డేటాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సీజ్ చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు బుధవారం నాడు డిస్పోజ్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే తరహా పిటిషన్ వేసినట్టు ఈడీ చెప్పడంతో ఆ సంస్థ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈడీ వేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం గురువారం నాడు విచారణ జరుపనుంది. టీఎంసీకి సంబంధించిన ఎలాంటి డేటాను తాము సీజ్ చేయలేదని కోల్‌కతా హైకోర్టులో విచారణ సందర్భంగా ఈడీ తెలిపింది. కస్టడీలోకి తీసుకోని సామగ్రిని సురక్షితంగా ఉంచాలనడం ఏమిటని ప్రశ్నించింది. ఇది డేటా భద్రతకు సంబంధించిన అంశమే అయితే ఇందుకు సంబంధించిన విజ్ఞప్తిని తాము కట్టుబడి ఉంటామని, ఈడీ ఎలాంటి డేటాను స్వాధీనం చేసుకోలేదని, ఇందుకు భిన్నంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే ఆ డేటా తీసుకువెళ్లారని తెలిపింది. తమ తనిఖీలతో తృణమూల్ కాంగ్రెస్‌కు అసలు సంబంధమే లేదని వివరించింది. కాగా, ఎన్నికలకు సంబంధించిన తమ పార్టీ డేటాను ఈడీ సీజ్ చేసినందున ఆ డేటాకు భద్రత కల్పించాలని కోర్టును టీఎంసీ కోరింది.తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త, ఐ–ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ ఇటీవల దాడులు జరిపింది. దీంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించిన పేపర్లు, పార్టీ ఎన్నికల వ్యూహాలకు సంబంధించిన సమాచారం కలిగిన కంప్యూటర్ హార్డ్ డ్రైవ్‌లు, కీలకమైన డిజిటల్ మెటీరియల్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ ప్రయత్నించినట్టు ఆమె ఆరోపించారు. మమతా బెనర్జీ చర్యను బీజేపీ తీవ్రంగా ఖండించింది. లీగల్ ఇన్వెస్టిగేషన్‌ను రాజకీయ అంశంగా చేసుకుని రాజ్యాంగ సంస్థలు, చట్టబద్ధ పాలనను బలహీన పరిచేందుకు సీఎం ప్రయత్నించినట్టు ఆరోపించింది. దర్యాప్తు సంస్థల వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ఎలాంటి చర్యలనైనా తాము తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఇలాంటి చర్యల వల్ల సంస్థల విశ్వసనీయతకు భంగం కలుగుతుందని పేర్కొంది.

# కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే....

- కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి
- కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ విజ?ప్తి





**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 14**
కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన 51 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బండారు వేణు బండారు వేణుతోపాటు 50 మంది బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్, రాంనగర్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, మంకమ్మ తోట గాజె శివరాం. కాషాయ కండువా కప్పి ఆయా నేతలను పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్ కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ?ప్తి చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లను గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నయాపైసా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ తోపాటు అధికారంలోకి లేని బీఆర్ఎస్ కు ఓటేయడంవల్ల అభివృద్ధి ఆగిపోయే ప్రమాదముందని తెలిపారు.

బీఆర్ఎస్ కు చెందిన 51వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మల్లంపహడ్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్, 46వ డివిజన్ సీనియర్ నేతలు ప్రమోద్ రావు, గాజె శివరాం బీజేపీలో చేరారు. వీరితోపాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బండారు వేణు, సాధినేని మునీందర్, ప్రమోద్ రావు, గాజె శివరాం మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చిన నిధులవల్లే కరీంనగర్ కార్పొరేషన్ లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బండి సంజయ్ కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను తీసుకురావడంవల్లే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు స్మార్ట్ సిటీ నిధులు, అమృత్ నిధులుసహా అనేక రూపాల్లో కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ చేస్తున్న క్రుషికి ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, నగర మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం -- టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు





**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జిల్లా :జనవరి 14**
జర్నలిస్టులపై జరుగుతున్న అక్రమ అరెస్టులు, పోలీసుల దమనకాండను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడబ్ల్యూజేఎఫ జాతీయ కౌన్సిల్ సభ్యులు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడి బాపు రావు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్థంభంగా భావించే మీడియాను అణిచివేయాలనే ఉద్దేశంతోనే ఇటువంటి చర్యలు చేపడుతున్నారని ఆయన మండిపడ్డారు.

అదేవిధంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు ఎన్‌టీవీ ( ఎన్ టీ వి) జర్నలిస్టులను అర్ధరాత్రి వేళ అరెస్ట్ చేయడం అత్యంత బాధాకరమని, ఇది రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛపై జరిగిన ఘోర దాడిగా అభివర్ణించారు. ప్రశ్నించే గొంతులను నొక్కివేయాలనే ధోరణితో ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తోందని ఆరోపించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మీడియా కార్యాలయాల్లోకి పోలీసులు వెళ్లి సోదాలు నిర్వహించడం, జర్నలిస్టులను నేరస్తుల్లా చూడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. జర్నలిస్టులు ప్రజల తరఫున ప్రశ్నలు అడుగుతుంటే, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ ప్రశ్నించిన వారినే అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ఇటువంటి చర్యలు కొనసాగితే మీడియా స్వేచ్ఛ పూర్తిగా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్ట్ చేసిన ముగ్గురు ఎన్‌టీవీ జర్నలిస్టులను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇలాంటి అక్రమ చర్యలు పునరావృతమైతే, రాష్ట్రవ్యాప్తంగా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, పత్రికా స్వేచ్ఛ కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# తెలంగాణ అర్చకుల సమస్యల పరిష్కారించాలి

- మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న అర్చకులు నిట్టూరి సతీష్ శర్మ, ఏటూరి శ్రావణాచార్యులు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 14:** తెలంగాణలోని దేవాలయ అర్చకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలంటూ, థర్డ్ పార్టీ ఎంక్వయిరీలను తక్షణమే నిలిపివేయాలంటూ తెలంగాణ దీప దూప నైవేద్య అర్చక సంఘం ప్రతినిధులు రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరీ సతీష్ శర్మ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఏటూరి శ్రావణాచార్యులు పాల్గొన్నారు. వినతిపత్రంలో అర్చకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు. ముఖ్యంగా, దేవాలయాల్లో అర్చకుల పనితీరుపై థర్డ్ పార్టీ ఎంక్వయిరీలు నిర్వహించడం వల్ల వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇది వారి సేవలను ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. అలాగే, వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, దేవాలయ నిర్వహణలో అర్చకుల పాత్రను గుర్తించడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. నిట్టూరీ సతీష్ శర్మ మాట్లాడుతూ "తెలంగాణలోని దేవాలయాలు మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. అర్చకులు ఈ వారసత్వాన్ని కాపాడుతున్నారు. కానీ వారి సమస్యలు పరిష్కరించకపోతే, దేవాలయ సేవలు దెబ్బతింటాయి. థర్డ్ పార్టీ ఎంక్వయిరీలు అనవసరమైనవి వాటిని నిలిపివేయాలి" అని అన్నారు. ఏటూరి శ్రావణాచార్యులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని అర్చకుల సమస్యలను వివరించారు. "మా సమస్యలు పరిష్కరించడంతో పాటు, అర్చకులకు భద్రత సమాన అవకాశాలు కల్పించాలి" అని కోరారు.మంత్రి కొండా సురేఖ ఈ వినతి పత్రాన్ని స్వీకరించి, అర్చకుల సమస్యలపై త్వరలోనే చర్చలు జరిపి, సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "దేవాదాయ శాఖలో అర్చకుల పాత్ర చాలా ముఖ్యమైనది. వారి సమస్యలను పరిగణనలోకి తీసుకుని, థర్డ్ పార్టీ ఎంక్వయిరీలపై సమీక్ష చేస్తాం" అని ఆమె పేర్కొన్నారు.

# కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ విద్యార్థులకు ఘన సన్మానం





**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 14**
గ్లోబల్ షోటోకా న్ కరాటే అకాడమీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొంది ప్రతిభ చూపించిన కరాటే విద్యార్థులను 12 గోల్డ్ మెడల్. మరియు 2. సిల్వర్ మెడల్ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ 2026....లిజి.యస్.కే.డీ. కరాటే అకాడమీ హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ చూపించిన అభినందించి శాలువాతో ఘన సన్మానం చేశారు . షాడో చోటో కా న్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఆర్గనైజర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ - 2026.... హనుమకొండ గిరిజన భవన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించగా పలు రాష్ట్రాల నుంచి 14 మంది విద్యార్థులు పాల్గొనగా బహుమతులు సాధించిన కరాటే విద్యార్థులు వివిధ కేటగిరిలో అమ్మాయిల విభాగంల అబ్బాయిల విభాగంలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించిన హుజురాబాద్ బిఆర్ఎస్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ కరాటే తో సమాజంలో అమ్మాయిలకి అవసరం అని మరియు గంజాయి డ్రగ్స్ అలాంటి వాటికి దూరంగా ఉండాలి మరియు కరాటే నేర్చుకోవడం వల్ల ఆరోగ్యానికి మరియు క్రమశిక్షణతో పాటు చదువు పాటు మంచి దారి అని మాట్లాడారు కరాటే విద్యార్థులను మరియు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతూ జాతీయస్థాయిలో కరాటే బహుమతులు సాధించిన విద్యార్థులు మెడల్ సర్టిఫికెట్ తోపాటు విద్యార్థులను శాలువాతో సన్మానించారు రాబోయే రోజులలో మంచి పేరు తీసుకురావాలని కోరారు.. ప్రజా సంఘ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేల్పుల రత్నం సదానందం ఆల్ పెన్షనర్ రిటైర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాజీ ఎంపీపీ వెంకట్ రాజం అంబేద్కర్ మాజీ చైర్మన్ మొహమ్మద్ ఖలీద్ హుస్సేన్ రిటైర్ పిటి సారయ్య . మండల్ యాదగిరి మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్. కొలిపాక సమ్మయ్య కాంగ్రెస్ మహిళ నాయకురాలు గోస్కుల మధు నాగమణి లక్ష్మణమూర్తి కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి సలీం. ప్రవీణ్ . జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించిన నాయకులు

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
గురువారం జనవరి 15, 2026

# భావోద్వేగ ప్రసంగాలతో రాజకీయాలు చేస్తున్నారు

- టెంపుల్ సిటీగా వేములవాడ అభివృద్ధి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
ఎన్నికలు రాగానే భావోద్వేగ ప్రసంగాలతో ప్రజలను గందరగోళానికి గురి చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. గతంలో వేములవాడ మున్సిపల్‌ను బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చారని, అలాగే బీజేపీకి అవకాశం ఇచ్చినప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తుచేసుకోవాలన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని, వేములవాడ పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుండి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3.6 కిలోమీటర్ల పరిధిలో 146 పోల్స్‌తో సుందరీకరణ పనులకు సుమారు 5 కోట్ల 25 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద 1 కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతున్నాయన్నా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టు వద్ద నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం 1.30 కోట్లు, బీసీ భవన్ -- 1.30 కోట్లు, ఎస్టీ భవన్ -- 1.30 కోట్లు,క్రిస్టియన్ భవన్ -- 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని తెలిపారు. మురుగు నీరు గుడి చెరువులో,మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజల సూచనలతో మరిన్ని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకువస్తామని విప్ ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించి, రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పరిపాలన కోసం కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కావడంతో, వేములవాడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ చేతుల్లో ఉంటే మరిన్ని నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సంఘ స్వామి యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకట స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్కం రాజు, బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పీర్ మహమ్మద్,గూడూరి మధు, మహమ్మద్ అక్రమ్, కొక్కుల బాలకృష్ణ, మైలారం రాము, మహిళా నాయకురాలు పాత సత్య లక్ష్మి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా వినాయక నగర్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 14**

**– డాక్టర్ రఘుపతి రెడ్డి రిటైల్ ఉపాధ్యాయులు విట్టల్ రావు గుర్రం మల్లికార్జున్ చేతుల మీదుగాబహుమతులను**
**– ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రధమ బహుమతిగారూ.2000, ద్వితీయబహుమతిగారూ.1000, తృతీయ బహుమతిగా రూ.500 నగదు బహుమతులు ప్రకటించారు**





జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో వినాకర్ నగర్ రోడ్డుపై ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. వీక్షకులను ఆకట్టుకునే విధంగా జరిగిన ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్.పరిధిలోని కొత్తపల్లి 20వ అవార్డుకనీవినీ ఎరుగని రీతిలో సుమారు 50మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారుఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రధమ బహుమతిగా రూ.2000, ద్వితీయ బహుమతిగా రూ.1000, తృతీయ బహుమతిగా రూ.500 నగదు బహుమతులు ప్రకటించారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ బహుమతులను డాక్టర్ రఘుపతి రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు విట్టల్ రావు గుర్రం మల్లికార్జున్ చేతుల మీదుగా, వినాయక నగర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వినాయక నగర్ సభ్యులు మాట్లాడుతూ, ముగ్గుల పోటీలు సాంప్రదాయ సాంస్కృతిని కాపాడడమే కాకుండా మహిళల్లో ఐక్యతను, సామాజిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. అంచనాలకు మించి మహిళలు పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని పేర్కొంటూ సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ రఘుపతి రెడ్డి గుండా సాధానందం రంగు సత్యనారాయణ బుర్ర మల్లికార్జున్ అధ్యక్షులు యల్ల శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ బజ్జూరి శ్రీనివాస్ తనువుల రామారావు అంబాల శ్రీరామ్ కోశాధికారి నాంపల్లి ప్రకాష్ బైరం భాస్కర్ ముఖ్య సలహాదారులు విజయ గిరి నాగర్జున గూడూరి మల్లారెడ్డి రంగు ప్రవీణు రంజిత్. తాడంరమేష్ కందికట్ల శ్రీనివాస్ క్యాతం ప్రకాష్ పాల్గొన్న ఎండి సలీం పాషా టిఫిన్ బాక్సులు స్పాన్సర్ చేసిన శ్రీనివాస వినోద్ నగర్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నాంపల్లి గుట్టపై ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి కన్యాదాతలుగా రాచకొండ రామాచార్యులు– సంధ్యారాణి దంపతులు పాల్గొని మాంగలిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త పద్ధతిలో స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ మండపాన్ని మామిడి తోరణాలు, రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించామని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి, ఆశీస్సులు పొందారు.

## ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం

**– మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 14**
అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైమ కార్యక్రమంలో భాగంగా రేగోడ్ మండలం చౌదరిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.ఇంటి ముందర వేసే ప్రతి ముగ్గు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, మన సంస్కృతి, విలువలు, ఆచారాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం ((డ్రంక్ అండ్ డ్రైవ్), అతివేగాన్ని నివారించడం, రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ సూచికలను గమనిస్తూ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అదనపు ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రేగోడ్ ఎస్ఐ పోచయ్య, గ్రామ సర్పంచ్ రాయిపల్లి సురేందర్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న సీరియల్ నటుడు




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని బుధవారం సీరియల్ నటుడు హనుమండ్ల ప్రణయ్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా హనుమండ్ల ప్రణయ్ మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే ముందు భీమేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. తాను ఇప్పటివరకు 16కు పైగా సీరియళ్లలో నటించినట్లు తెలిపారు.

## రంగుల హరివిల్లా రోడ్డు భద్రతకు బలమైన సందేశం

**– జాతీయ రోడ్డు రవాణా భద్రత మాసోత్సవంలో సంక్రాంతి సంబరాలతో ముగ్గుల పోటీలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ :జనవరి 14**
జాతీయ రోడ్డు రవాణా భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ రవాణా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రోడ్డు భద్రత అవగాహనపై ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, రంగురంగుల ముగ్గులు సందర్శకులను ఆకట్టుకున్నాయి.
సాంప్రదాయ సంక్రాంతి సంబరాలకు రోడ్డు భద్రత సందేశాన్ని జోడిస్తూ నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు ప్రజల్లో విశేష స్పందన పొందాయి. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, అతివేగం ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు వంటి అంశాలను ముగ్గుల రూపంలో విద్యార్థులు అద్భుతంగా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమాన్ని హుజురాబాద్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ (వాహన తనిఖీ అధికారి) కంచి వేణు సందర్శించి, పోటీలను పరిశీలించి పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. రోడ్డు భద్రతపై కళాత్మకంగా, సృజనాత్మకంగా ఇచ్చిన సందేశాలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి, అందరినీ ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా ఎంవీఐ కంచి వేణు మాట్లాడుతూ,
"అతివేగం అనర్థదాయకం. ముందుగా బయలుదేరి క్షేమంగా గమ్యాన్ని చేరడమే నిజమైన విజయం" అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, మలుపులు, పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాలలో వాహనాలను నెమ్మదిగా నడపాలని, సహనంతో ట్రాఫిక్‌ను గమనిస్తూ దాటాలని తెలిపారు.
వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్‌లో మాట్లాడకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణ నష్టం సంభవిస్తుందని హెచ్చరించారు. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు రాత్రి వేళల్లో హెడ్‌లైట్‌ను డిప్ చేయాలని, సరైన సమయంలో సరైన హారన్ ఉపయోగించాలని సూచించారు.
నిర్ధారిత స్థలాలలోనే వాహనాలను పార్కింగ్ చేయాలని, రాత్రి వేళల్లో వాహనం నిలిపినప్పుడు తప్పనిసరిగా పార్కింగ్ లైట్లను వెలిగించాలని అన్నారు.
మోటార్ క్యాబ్‌లలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లకూడదని, వాహనం మలుపు తిరిగేటప్పుడు లేదా నిలిపేటప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో పక్కన కూర్చున్నవారితో అనవసర సంభాషణలు చేయరాదని, పూర్తి ఏకాగ్రతతో వాహనం నడపాలని సూచించారు.
అధిక వేగంతో వాహనాలు నడపడం వల్లనే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీని కారణంగా అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం

## భీమేశ్వర స్వామిని సేవలో రిటైర్డ్ జెసి వెంకటాచారి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని బుధవారం దేవాదాయ శాఖ రిటైర్డ్ జాయింట్ కమిషనర్ వెంకట చారి దర్శించుకున్నారు. తన కుమార్తె రాజన్న ఆలయ ఈఓ రమాదేవితో కలిసి భీమన్నను దర్శించుకున్న ఆయన ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించారు.తన కూతురు ఆలయ ఈఓగా ఉన్నప్పటికీ ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా సామాన్య భక్తుడిగా స్వామిని దర్శించుకున్నారు.

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
గురువారం జనవరి 1 2026

# హత్యయత్నానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**●చేసిన జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష**

ఖానాపూర్ నియోజకవర్గం

తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14

మంగళవారం రోజున ఉడుతాల చిన్న గంగన్న తండ్రి: మల్లయ్య, వయసు:60 సం.లు, కులం :యాదవ, నివాసం: లింగయ్యపెల్లి గ్రామం జన్నారం మండల నివాసి ఇచ్చిన పిర్యాదు ఏమనగా చిన్నతనం నుండే కుల వృత్తి అయిన గొర్రెలను మేపుకుంటూ నా జీవనం సాగిస్తున్నాను. నాకు 60 వరకు గొర్రెలు స్వతంగా కలవు నేను ప్రతి సంవత్సరం నా గొర్రెలకు మేత గురించి డిసెంబర్ నెలలో జన్నారం మండలం లోని కొత్త పుట్టిగూడ గ్రామం లో మేత దొరుకుతుంది అక్కడ ఎవరిదైనా పొలంలో వాళ్ళని అడిగి అక్కడే నా గొర్రెల మందను ఉంచి నేను కూడా అక్కడే పడుకుంటాను, ఇదే క్రమంలో ఈ సారి కూడా నా గొర్రెల కు మేత గురించి పుట్టిగూడ గ్రామనికి చెందిన మండాడి కొండలరావ్ అను అతని తో మాట్లాడుకొని డిసెంబర్ నెలలో అతని పొలంలో నా గొర్రెల దొడ్డీని ఏర్పాటు చేసి నేను కూడా వాటికి కాపలాగా అక్కడే పడుకుంటున్నాను. అయితే కొత్త పుట్టిగూడ గ్రామనికి చెందినటువంటి ఆత్రం తిరుపతి తండ్రి: జగన్నతరావ్ , వయసు: 25, కులం: గొండ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: కొత్త పుట్టి గూడ , పొన్కల్ గ్రామం అను వ్యక్తి తేది 10.01.2026 నాడు, నా దగ్గరకి వచ్చి నా వల్లనే అతని గోర్లు చచ్చిపోతున్నయీ, మరియు నా వల్లనే వాళ్ళ నాన్న చనిపోయినాడు, వాళ్ళ తమ్ముడు పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తున్నాడు అంటూ నాతో గొడవ పెట్టుకున్నాడు, నిన్ను ఎప్పటికీ అయిన చంపేస్తా అయితేనే నా కుటుంబం ప్రశాంతం గా ఉంటుంది అంటూ నన్ను బెదిరించి వెళ్ళి పోయాడు. ఇదే క్రమం లో తేది 12.01.2026 రోజునా సాయంత్రం నా గొర్రెలను మేపుకొని వచ్చి అన్నింటినీ దొడ్డిలో కట్టేసి రాత్రి అందాజ 09.00 గంటకు నేను అక్కడే పక్కన గడ్డి వాము దగ్గర పడుకున్నాను. రాత్రి అందాజ 01.00 గంటల సమయంలో ఆత్రం తిరుపతి మరియు ఆత్రం అర్జున్ లు వచ్చి కంక కట్టెకు వైర్లు చుట్టి పిర్యాదిని చంపాలనే ఉద్దేశంతో అట్టి వైరును పిర్యాది మీద వెయ్యగా పిర్యాది కుడి చేతికి మరియు కుడి భుజంకీ షాక్ కొట్టింది. అయితే పిర్యాది వల్ల తిరుపతి కుటుంబానికి నస్టం జరిగిందని, నా వల్లనే వారి గొర్రెలు చనిపోతున్నాయని అనుమానంతో తిరుపతి ముందుగానే ఏర్పాటు చేసుకున్న పథకం ప్రకారం పిర్యాదిని చంపాలనే ఉద్దేశంతో కరెంటు పెట్టి చంపాలని వచ్చాడు , అని ధరకస్తూ చేయగా కేసు నమోసు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది. జన్నారం ఎస్ ఐ గొల్లపెల్లి అనూష తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది,

**●రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జనవరి 14, 2026: తెలంగాణ





రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ వార్డులలో నివాసాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లను వేరే ప్రదేశాలకు మార్చేలా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. అమృత్ పథకం క్రింద క్యాతనపల్లి మున్సిపాలిటీకి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకంలో చేపట్టిన పనులు దాదాపు 50 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే మిగిలిన పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన త్రాగునీటి అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో అందని రేషన్ కార్డులను ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి అందించడం జరిగిందని, ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రతినెల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల నుండి అర్హత గల లబ్ధిదారులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నగర అభివృద్ధి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, వీటితోపాటు డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ప్రజా ప్రయోజనాలకు అవసరమయ్యే పనులకు వినియోగిస్తామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 6 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద 87 లక్షల 58 వేల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 21వ వార్డులో జెండా సమీపంలోని మెయిన్ రోడ్డులో 20 లక్షల రూపాయల నగరాభివృద్ధి నితులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 17 వ వార్డులో రాజీవ్ చౌక్ వద్ద 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, కాలువల నిర్మాణం, 20 వ వార్డు శ్రీనివాస నగర్ -- ప్రగతి నగర్ జంక్షన్ వద్ద 38 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 3వ వార్డు ఇందిరా నగర్ లో పోచమ్మ ఆలయం వద్ద 22 లక్షల 50 వేల రూపాయలు, 10వ వార్డు రిటైర్మెంట్ కాలనీ బోర్డు వద్ద 1 కోటి 24 లక్షల రూపాయలు, 11వ వార్డు లో గల సబ్‌స్టేషన్ వెనుక భాగంలో 28 లక్షల 36 వేల రూపాయలు, 15వ వార్డు లోని అరుమల్ల పోచం రోడ్డులో 42 లక్షల 60 వేల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. 18వ వార్డు ఠాగూర్ స్టేడియం పార్క్ వద్ద 15 లక్షల రూపాయలు, 19వ వార్డు అబ్రహం నగర్ బోర్డు వద్ద 15 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ప్రజల సౌకర్యార్థం 57 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో రహదారులు- భవనాలు (ఎలక్ట్రికల్) శాఖ ద్వారా ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భీమారం కోదండ రామాలయం లో గోదా రంగనాథ స్వామి కళ్యాణం,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 13:





భీమారంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కన్నయ్య ఆచార్యులు, ప్రవీణ్ ఆచార్యులు తెలిపారు.

శ్రీ గోదాదేవి కళ్యాణం అంటే, శ్రీవైష్ణవ సంప్రదాయంలో లక్ష్మదేవి అవతారంగా భావించే గోదాదేవి (ఆండాళ్) శ్రీకృష్ణుడిని (రంగనాథ స్వామిని) వివాహం చేసుకోవడం; ఇది ధనుర్మాసంలో, ముఖ్యంగా భోగి రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు, ఆమె శ్రీకృష్ణుడిపై తనకున్న గాఢమైన ప్రేమను, అచంచలమైన భక్తిని 30 పాశురాల ద్వారా వ్యక్తపరిచి, చివరకు భగవంతునిలో ఐక్యం కావడం దీని సారాంశం. ఈ ఉత్సవంలో గోదాదేవిని శ్రీకృష్ణుడి భార్యగా భావించి పూజిస్తారు పెరియాళ్వార్ (విష్ణుచిత్తుడు) పెంచిన గోదాదేవి (ఆండాళ్), విష్ణువు పట్ల అపారమైన ప్రేమను పెంచుకుంది.

ద్వాపరయుగంలో గోపికలు కాత్యాయనీ వ్రతం చేసినట్లు, గోదాదేవి కూడా ధనుర్మాసంలో శ్రీకృష్ణుడిని భర్తగా పొందడానికి 30 రోజుల పాటు 'తిరుప్పావై' పాశురాలను పాడి, వ్రతం ఆచరించింది. ఆమె భక్తికి మెచ్చిన శ్రీకృష్ణుడు, రంగనాథస్వామి రూపంలో ఆమెను స్వీకరించాడు. ఆ విధంగా గోదాదేవి భగవంతునిలో లీనమైపోయి, ఆమె లక్ష్యం నెరవేరింది. అని ఆలయ పూజారులు తెలిపారు.

స్వామివారి కళ్యాణంలో పాల్గొని ప్రసాదం స్వీకరిస్తే వివాహం కాని వారికి వివాహామవుతుందన్నారు. భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కళ్యాణానికి భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నంచంద్ తాళి, పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ వారు కళ్యాణానికి ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ప్రతి ఇంటా వేకువ జామున సంక్రాంతి ముగ్గులు అల్లుకున్నాయి




**●ముగ్గుల ప్రపంచంలో మునిగిపోయిన యువతీ, యువకులు**




తెలుగు వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 జనవరి

సంక్రాంతి పండుగ వేళ ప్రతి గ్రామంలోని ప్రతి ఇల్లు రంగుల ముగ్గులతో ఆకట్టుకున్నాయి.
సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా భోగి రోజున వేకువనే ఇంటి ఆవరణములో రంగుల హరివిల్లులతో ప్రతి ముగ్గులు అల్లుకొని కనువిందు చేశాయి.
ఉపాధి కోసం పట్నం వెళ్లిన ప్రతి యువతీ, యువకులు పల్లెబాట పట్టుకొని బంధుత్వాలను కలుపుకొని ఆనందోత్సవాలలో మునిగిపోయారు.
పండు ముసలి వాళ్ళతో పట్నం వాసులు ప్రేమాభిమానాలు పంచుకుంటూ ఊహ ప్రపంచంలో తేలిపోయారు.
పాత స్మృతులను తరించుకుంటూ ముగ్గుల ప్రపంచంలో మునిగిపోయారు.
దారి వెంట వెళ్లే దానయ్యలు, రైతులు ఆ రంగుల ముగ్గులను చూసి సంబరపడిపోయారు.
పేదరాసి పెద్దమ్మలతో పట్నం పిల్లల కుశల సమాచారం తెలుసుకున్నారు.
పట్నం నుండి వచ్చిన యువతులను చూసి అలాయ్ బలాయ్ తో సంబరాలు ఆకాశాన్ని అంటుకునే విధంగా ఉండడం విశేషం.

# మంగళపల్లిలో ముగ్గుల పోటీలు

చొప్పదండి తెలుగు వెలుగు న్యూస్):



చొప్పదండి మండలంలోని మంగళపెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీ నిర్వహించారు. పోటీలో భాగంగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్, ఉపసర్పంచ్ ఏవన్ రెడ్డి, వార్డు సభ్యులు కాంగ్రెస్ యువ నాయకుడు ఒరిగాల శేఖర్, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు ఏనుగు స్వామి రెడ్డి, గాండ్ల లక్ష్మణ్, బాల బాలికలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా ముగ్గుల పోటీలు

వెల్దండ, జనవరి,15

తెలుగు వెలుగు న్యూస్)



వెల్దండ మండల్ చేర్కూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు మొదటి బహుమతి రు.3000 పట్టు చీర రెండవ బహుమతి రు.2000 వేలు పట్టుచీర మూడవ బహుమతి ఒక వెయ్యి పట్టుచీర మిగతా ఆడపడుచులకు 5 ఐదు చీరలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చల కూర శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలీలుద్దీన్,ఉప సర్పంచ్ కొండలు, చెన్నారం సత్యం,చెరుకూరి రామరాజు,కేశమౌని భాష గౌడ్, వార్డు మెంబర్ పురుగుల లాలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గామ పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ప్రణవ్...

- ప్రజా ప్రభుత్వంలో అందరికి ఆమోదయోగ్యంగా నిధుల విడుదల..
- గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి.
- నియోజక వర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు..

తెలుగు వెలుగు న్యూస్ హుజురాబాద్

జనవరి 14



సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని అంతేకాకుండా ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో కూడా రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్తున్నామని ఇటీవలే సన్నవడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లించామని ఇప్పుడు ఈ నిధులు చెల్లించామని అన్నారు.అలాగే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు.

## భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు మరియు గిరిజన సోదరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీమ్రిణాళి శ్రేష్ట

తెలుగు వెలుగు జనవరి 14 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం




భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఉ మరియు గిరిజన కుటుంబాలకు మకర సంక్రాంతి మరియు కనుమ పండుగ శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మారుమూల ప్రాంతాలలో రెవెన్యూ డివిజన్ పరిధిలో మండల రెవెన్యూ కార్యాలయాలలో పనిచేస్తున్న తాసిల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మండల రెవెన్యూ కార్యాలయలలో పనిచేయుచున్న సిబ్బంది అందరూ సుఖ సంతోషాలు, భోగభాగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ మరి ఒకసారి మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## అనుమాన వ్యక్తుల కాల్స్కు ఈ చాలన్ లింకు లను వాట్సప్ గ్రూపులలో ఓపెన్ చేయకూడదు: జన్నారం పోలీస్

ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14,



జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనుష ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహం పక్కన నిర్వహించిన సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ గోవింద్, కానిస్టేబుల్ శ్రీనివాస్, మాట్లాడుతూ ఈ చాలన్ తో వాట్సాప్ గ్రూపులలో వచ్చే లింకులను, అపరిచిత లింక్స్, కాల్స్ లను ఓపెన్ చేయకూడదని ప్రజలకు తెలిపారు. యువత గంజాయిపై సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలని వారు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్, వాహనం పేపర్లు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా తాగి వాహనం నడపకూడదని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పోలీసులు పాల్గోన్నారు.

ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
గురువారం జనవరి 15, 2026

## సంక్రాంతి పండగ. పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం వేశారు



**తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 14)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి కి చెందిన గోగూరి అంజలి శ్రీనివాస్ రెడ్డి దంపతులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తమ ఇంటి ముందు ముగ్గులతో సీఎం రేవంత్ రెడ్డి బొమ్మను వేశారు, సంక్రాంతి అంటేనే ఒక కొత్త ధనానికి స్వాగతం పలికే శుభతరణంగా తెలుగువారి విశిష్ట పండగ అని.ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఇలా సంక్రాంతి ముగ్గులతో అభిమానాన్ని చాటుకుంటున్నారు అందరూ ఈ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఎడ్ల సంతాలో రేపు జరగబోయే వాలీబాల్ టోర్నమెంట్ వాలీబాల్ క్రీడాల పోస్టర్ ను ఏఎంసీ చైర్మన్ షేక్ సబెర బేగం గౌస్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మరెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో రామాలయం లోని గోదాదేవి కళ్యాణం జరగా. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ గారికి గుడి చైర్మన్, గ్రామ సర్పంచ్ శాలువాతో సత్కరించినారూ. ఈ సందర్భంలో ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపినారు

## పోతిరెడ్డి పేట గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



**తెలుగు వెలుగు న్యూస్ హుజురాబాద్ జనవరి 14**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ మంతెన సుమలత సురేందర్ ,ఉప సర్పంచ్ బొల్లవేణి అజయ్ ,కార్యదర్శి గిన్నారపు లావణ్య మరియు వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో భోగి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తపరచి పోతిరెడ్డి పేట గ్రామాన్ని హుజూరాబాద్ మండలంలో నే ఆదర్శం గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అభినందించినారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని సమగ్రంగా అన్ని రంగాలలో అభివృద్ధి పరచుటకు గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు గ్రామ ప్రజల సహకారంతో నిరంతరం కృషిచేసి గ్రామాన్ని జిల్లాలోనే ఒక ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షంచినారు. అనంతరము ముగ్గుల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలుగా నిలిచిన కంకణాల అక్షయ ,తాటికొండ శ్రావణి ,కంకణాల సుమలత లకు బహుమతులు అందజేసినారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎడ్ల కుమార్ ,ఎలకపల్లి సాలయ్య, ఎడ్ల ప్రియాంక సుమన్ ,దేవు నూరి లక్ష్మ బాబు, గుజుల శ్రీకాంత్, చింతరాజు, కంకణాల కుమారస్వామి, జూపాక కళ్యాణి ,వెంకటేశ్వర్లు ,చేన్నోజు స్వరూప రమేష్ ,సీఏలు తాటికొండ శ్రీలత, వెన్నెపల్లి సంధ్య, డింగరి భాస్కరాచార్యులు మామిడి రమేష్, చొల్లేటి హరి కిషన్, జూపాక కృష్ణమూర్తి ,కొండబోయిన సారయ్య ,తంగళ్ళపల్లి సమ్మయ్య కొంపెల్లి పాపిరెడ్డి ,అయిలీ సంతోష్ కంకణాల సమ్మయ్య, పున్నం రాములు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు

## అట్టహాసంగా ఉప్పల వేంకటేష్ జన్మదిన వేడుకల్.



**తెలుగు వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్ పట్టణంలో బి ఆర్ఎస్ రాష్ట్ర సమితి పార్టీ మరియు ఉప్పల వెంకటేష్. సైన్యం ఆధ్వర్యంలో మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తెలంగాణ రాష్ట్రం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.ఉప్పల వెంకటేష్. జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా చేయడం జరిగింది జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమనగల్ మున్సిపాలిటీలో 15 వార్డుల మహిళల అందరితో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా నగదు 3000 రూపాయలు పట్టుచీర ద్వితీయ బహుమతి 2000 రూపాయలు పట్టుచీర అదేవిధంగా బెస్ట్ ఆఫ్ ది 5 గెలుపొందిన అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 300 మందికి మహిళలందరికీ ఒక్కరికి ఒక పట్టు చీర పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం కేకు కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగిళ్ళ జగన్ ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ ఆమనగల్ బిఆర్ఎస్ యూత్ వింగ్ కల్వకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు గుమ్మకొండ రాజు .టిప్పు సుల్తాన్ సయ్యద్ ఖలీల్. వరికుప్పల గణేష్ గుత్తి సైదులు గౌడ్. బాలస్వామి ఈర్ల పల్లి ప్రవీణ్ .జంతుక కిరణ్. వడ్డే శ్రీరాములు. లక్ష్మణ్ కర్నే సుదర్శన్. ప్రభు శంకర్. ముజాహిద్. ఎండి అఫ్రోచ్ అలీమ్. హైమద్.పల్లె సన్నీ. పల్లె బన్నీ. కళ్యాణ్ .గౌస్. పద్మ. బాలమణి. విమలమ్మ లలితమ్మ మహిళలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

### కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు





**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14**

మహాబూబబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియంలో
సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఉదయం భోగి మంటలు వేసి దాని చుట్టూ నృత్యాలు చేశారు. అనంతరం వాకింగ్, టగ్ ఆఫ్ వార్, బొంగరాలు, గోలీలు, బెలూన్ ఆట తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పీఈటీలు వీరభద్రం, వట్టం శంకర్ ఈ పోటీలకు న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన వారికి వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్రెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలను ఇప్పటి తరానికి తెలియజేసే ప్రయత్నంలో ఇలాంటి క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పెద్ది వెంకన్న, కోట సుధాకర్, మధుసూదన్ రెడ్డి, గోనే శ్యామ్ రావు ,నేతుల వెంకన్న, దేవేందర్ రెడ్డి, బెల్లంకొండ శ్రీనివాస్,బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మందాటి మధుసూదన్ రావు, రాచకొండ ఉపేందర్, డోలి జగదీష్, మేడ వెంకటేశ్వర్లు, నరసింహారావు, వీరేందర్ గౌడ్, రాంబాబు, కిషన్, చందా వెంకన్న, దేవ్ సింగ్, బిక్షం, లింగాల సాగర్ అవునూరి రవి, కందగట్ల వెంకన్న , గంధసిరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్టు పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీనివాస్



**వెల్దండ,జనవరి,15 (తెలుగు వెలుగు న్యూస్)**

వెల్దండ మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం క్రికెట్ కిట్టు ను క్రీడాకారులకు అందజేశారు అనంతరం సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలో గెలుపు ఓటమిలో సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ఆడి గెలవాలని ఆకాంక్షంచారు,అలాగే యూత్ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో గోలి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, యువ నాయకుడు మహేష్, ఉపసర్పంచ్ కొండల్,మాజీ ఉప సర్పంచ్ నరసింహ,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి అలీలుద్దీన్, సీనియర్ క్రికెటర్స్ పున్న జంగయ్య, గోలి శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్,వార్డు మెంబర్ రమేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ధనుర్మాస ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14**

మహాబూబాబాద్ జిల్లా
అమీనాపురం – కేసముద్రం మున్సిపాలిటీ శ్రీ భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాలలో నేడు శ్రీగోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహబాద్ శాసన సభ్యులు డా" భూక్యా మురళీనాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,సతీష్,దేవస్థాన ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు, కృష్ణమూర్తి,చిదురాల వసంతరావు,తేరాల సమ్మయ్య కళ్యాణం లో దేవస్థాన అధ్యక్షులు వోలంమురళీ కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి,సెక్రటరీ బచ్చు పరమేశ్వర్ ,బాణాల నాగరాజు శ్రీరాం సంతోష్ పోకల శ్రీనివాస్,కల్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, కత్తెరసాల శ్రీనివాస్, కాటం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదారంగనాథుల కళ్యాణం



**తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 14)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గోదారంగనాథుల కళ్యాణం ఘనంగా జరిగింది అర్చకులు వేణుగోపాల చారి నవీన్ చారి శివ శాస్త్రి లు ఉదయం స్వామి వారి వేడుకోలు నిర్వహించి అనంతరం శివాలయం సమీపంలోని కళ్యాణమండపంలో కళ్యాణం నిర్వహించారు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ.సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే గోదారంగనాథుల కల్యాణానికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుండి తలంబ్రాలు పట్టు వస్త్రాలు పంపించడం జరిగింది గ్రామస్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం ఆలయ కమిటీ చైర్మన్ మోతె లక్ష్మరెడ్డి ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్సై రాహుల్ రెడ్డి సర్పంచ్ లు ఎలగందుల నరసింహులు కల్లూరి బాపురెడ్డి చిర్రం నాగరాజు డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ దేవాదాయశాఖ రిటైర్డ్ కమిషనర్ నునుగొండ మల్లయ్య మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు మాజీ పి ఎస్ ఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి నాయకులు నిమ్మ సుధాకర్ రెడ్డి లదునూరి హనుమాన్లు మోతే మల్లారెడ్డి బచ్చు విట్టల్ బొమ్మిడి రాజలింగం గ్రామస్తులు పాల్గొన్నారు

## బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవు





- **కరీంనగర్లో కాంగ్రెస్ ఇక తిరుగులేదు ..**
- **కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జనవరి 14**

ఇకపై కరీంనగర్లో బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవనీ, ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.కరీంనగర్లో బుధవారం 39 వ డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు తంగెళ్ల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్లో కాంగ్రెస్ కు ఇక తిరుగు లేదని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని తెలిపారు. ప్రస్తుతం బిజెపి బీఆర్ఎస్ పార్టీని కరీంనగర్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు. బిజెపి నేతలు వి ప్రసాద్ ఎం ప్రవీణ్ గణేషు ఎస్ అనిల్ ఎస్ అశోక్ ఎస్ మార్కండేయులు సంపత్ క్రాంతి సిలగాని రవి వడ్నాల రాజమౌళి ఎస్ ప్రవీణ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు..

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఏకాదశి పురస్కరించుకొని కరీంనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు రాజేంద్ర రావు పేరిట అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

## ఈ నెల 16న చేర్యాకర్ లో ముగ్గుల పోటీలు



**వెల్దండ,జనవరి,15 (తెలుగు వెలుగు న్యూస్)**

మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతికలే పండుగలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వెల్దండ మండలంలోని చేర్యాకర్ గ్రామంలో ఈనెల 16న శుక్రవారం ఉదయం,మాజీ వార్డ్ మెంబర్ కేశ మౌని భాష గౌడ్ మరియు సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈదమ్మ మాంధాత మాతంగి దేవాలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు, అలాగే ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు

## ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రామావఝుల. రవికుమార్



**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

జనవరి 14,15, భోగి, మకర సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం, భారతీయ విశేష పండుగలు.
భోగి, మకర సంక్రాంతి, ఉత్తరాయణ ప్రారంభ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతూ ఉభయతెలుగు రాష్ట్ర ప్రజలు భోగ భాగ్యాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ తెలిపారు. తెలుగు ప్రజలకు మకరసంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వేజనా సుఖినోభవంతు.

## గర్భిణీ స్త్రీలకు ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ బ్రెడ్ మరియు పండ్ల పంపిణీ



**తెలుగు వెలుగు న్యూస్ హుజురాబాద్ జనవరి 14**

స్థానిక హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మరియు జనరల్ వార్డులో ఉన్న పేషెంట్లకు ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో బ్రెడ్ మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క పండ్ల పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రమేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వన్నాల శివాజీని అభినందించారు. హుజూరాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు సంధ్యల వెంకన్న లతో పాటు రంగాపూర్ వాస్తవ్యులు ఉప సర్పంచ్ బండి నరేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, వడ్లకొండ కిరణ్ ,గండికోట సంపత్ శేఖర్ ,ఎండి బాబర్ తదితరులు ఈ పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనవరి 18న ఖమ్మం కు కదలిరండి.

**●సిపిఐ 100 ఏండ్ల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జనవరి 16 కళా ప్రదర్శన 17న వార్డుల్లో బైక్ ర్యాలీ**

**●సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి వెల్లడి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14

మహబూబాబాద్ జిల్లా లో
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి వర్గ సమావేశం నేడు సిపిఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు నర్రా శ్రావణ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ సిపిఐ 100 ఏండ్ల శతాబ్ది ఉత్సవాల




సందర్భంగా జనవరి 18న వేలాదిగా ఖమ్మం పట్టణానికి కదలి రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శతాబ్ది సభ జయప్రదానికై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనవరి 16న కళా ప్రదర్శన మరియు జనవరి 17న వార్డుల్లో ప్రచార బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు ముఖ్యంగా జనవరి 18న ఖమ్మం పట్టణ కేంద్రంలో జరిగే సిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలని ఈ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ డి రాజా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు సిపిఐ జాతీయ రాష్ట్ర నేతలతో పాటు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా పట్టణ కేంద్రం నుండి వాహనాల్లో వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జనవరి 18న సభకు జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో జనవరి 16న కళా ప్రదర్శన ఘనంగా నిర్వహించాలని మరియు జనవరి 17న పట్టణంలో వివిధ వార్డుల్లో బైక్ ర్యాలీలతో ప్రచార జాతాలు నిర్వహిస్తున్నట్లు బి విజయ సారధి తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మరియు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు

# జనవరి 20న ఎర్ర బ్యాడ్జీలతో పోరాట దినం పాటించండి

14 జనవరి తెలుగు వెలుగు న్యూస్ సికింద్రాబాద్

టిజిఎస్ ఆర్టీసి జెఎసి పిలుపు
ఆర్టీసి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తైనప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ఆర్టీసి కార్మికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టిజిఎస్ ఆర్టీసి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎన్.కమలాకర్ రెడ్డి, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, బి.యాదగిరి అన్నారు. నేడు ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఎసి అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జెఎసి నేతలు మాట్లాడుతూ... గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తోందని, ఎన్ని మార్లు ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వ



పెద్దల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పరిష్కరింపచేయటంలో తగిన శ్రద్ధ చూపకపోవడంతో జెఎసి ఆధ్వర్యంలో గతంలో అనేక పోరాటాలు చేసినామని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మే 1 వ తారీకు 2025న స్వయంగా స్పందించి ఆర్టీసి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా ఉన్నామని బహిరంగంగా చెప్పి 7 నెలలు కావస్తున్నప్పటికీ ఒక్క డిమాండ్ కూడా పరిష్కరింపచేయలేదని విమర్శించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా మరో పోరాటానికి జెఎసి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగా నేటినుండి 19 వ తేదీ వరకు పోస్టుకార్డు ఉద్యమం చేయాలని జెఎసి నిర్ణయించిందని తెలిపారు. జనవరి 20వ తారీకున రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు అందరూ ఎర్ర బ్యాడ్జీలు (రిబ్బన్లు) ధరించి "పోరాట దినం" పాటించాలని పిలుపునిచ్చారు. కావున జెఎసి చేపట్టిన ఈ ఉద్యమ కార్యాచరణను కార్మికవర్గమంతా ఐక్యంగా విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జె.రాఘవులు, కె.రామిరెడ్డి (ఈయు), బి.యాదయ్య–కోశాధికారి, సి.సత్తయ్య, ఎం.హెచ్.ఆలీ, బుద్ధ విశాల్, జి.రాములు (బికెయు),ఇ రాంచందర్, బి డబ్ల్యు స్టేట్ సెక్రెటరీ బి.శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ట్రెజరర్ పాల్గొన్నారు
ఈదురు వెంకన్న
జీూజ చైర్మన్

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్:

**●మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14

మహబూబాబాద్ పట్టణ పరిధిలో
గంజాయి రవాణా చేస్తున్న పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను మహబూబాబాద్ టౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులో



తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగులు తనిఖీ చేయగా నిషేధిత గంజాయి ఉన్నట్లు గుర్తించారు, వెంటనే వారి వివరాలు తెలుసుకోగా పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన కటుకూరి వేణు, తండ్రి పేరు నర్సింగం, 25 సం,,లు మరియు పోలవేని అనిల్, తండ్రి పేరు లక్ష్మరాజ్యం, 25 సం,,లు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు, నిందితుల వద్ద నుంచి సుమారు 5 లక్షల విలువగల 8 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నియోజకవర్గ ప్రజలకు భోగి మకరసంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే

తెలుగు వెలుగు న్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భోగి పండుగ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోగి పండుగ ప్రతి ఇంటా ఆనందం, ఆశ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పంటలు పండే ఈ శుభ సందర్భంలో రైతాంగానికి మంచి దిగుబడులు, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి కలగాలని, రైతు కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని కోరుకున్నారు. అలాగే యువత విద్య, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు



అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని, పిల్లలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఎదగాలని. ఆశాభావం వ్యక్తం చేశారు. భోగి పండుగ ద్వారా ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. భోగి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుతూ, మరోసారి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు,

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్:

**●మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14

మహబూబాబాద్ పట్టణ పరిధిలో
గంజాయి రవాణా చేస్తున్న పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను మహబూబాబాద్ టౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులో తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగులు తనిఖీ చేయగా నిషేధిత గంజాయి ఉన్నట్లు గుర్తించారు, వెంటనే



వారి వివరాలు తెలుసుకోగా పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన కటుకూరి వేణు, తండ్రి పేరు నర్సింగం, 25 సం,,లు మరియు పోలవేని అనిల్, తండ్రి పేరు లక్ష్మరాజ్యం, 25 సం,,లు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు, నిందితుల వద్ద నుంచి సుమారు 5 లక్షల విలువగల 8 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జమ్మికుంట మున్సిపల్ పోరుకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు





**●జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ అంటేనే ఒక ఎమ్మెల్యే గా గుర్తింపు**

తెలుగు వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 జనవరి

జమ్మికుంట మున్సిపల్ పోరుకు విస్తృతంగా ఏర్పాట్లు చేసే దిశగా రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు లీనమైనారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని పెద్దదైన జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ఓటరు జాబితా సవరణలో బి.ఎల్.ఓ.లు, అధికారులు పనిలో నిమగ్నమై యున్నారు. ఓటరు జాబితా సవరణ చేయాలంటూ పలువురు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లి ఫిర్యాదులు చేయడంతో స్పందించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఓటర్ల తుది జాబితా విడుదల చేసేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. పోటీ చేసే దిశగా వివిధ పార్టీల నాయకులు, ఆశావాహులు ఎంతో ఉత్కంఠ దిశగా ఎదురుచూస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ అంటేనే ఒక అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థితో సమానంగా పరిగణించడం గమనార్హం. పోటీ తీవ్రస్థాయిలో ఉండేటట్లు వినిపిస్తున్నాయి. అయినప్పటికిని ఎవరి ధీమా వారిది అన్నట్లుగా తమదైన శైలిలో దూసుకుపోతున్నారు.

# రేపు నిర్మల్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రాక

**●సభా ప్రాంగణం, సదర్ మార్ట్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఆత్రం సుగుణక్క**

ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14

రేపు నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలోని సభా ప్రాంగణం, అలాగే పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్ మార్ట్ బ్యారేజ్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీహరి రావు, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కలి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్ మార్ట్ బ్యారేజ్‌ను



ప్రారంభించి, అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని వారు తెలిపారు. అనంతరం సభా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరిపారు. సీఎం సభకు భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తబితా ఆశ్రమ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి





**●ఆశ్రమ పిల్లలకు పతంగులు, సంక్రాంతి పండుగ ఫలహారాలు అందజేసిన మద్దెల దినేష్**

**●పిల్లలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ ప్రజాసంఘాల నాయకులు**

తెలుగు వెలుగు న్యూస్ : జనవరి 14

( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

రామగుండం తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలు అందించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆశ్రమం లో ఉన్న పిల్లలకు సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు, పండుగ ఫలహారాలైన సకినాలు, అర్శలు, కారంపూస అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా ఆశ్రమంలో ఉన్న నిరాశ్రయులైన పిల్లలందరినీ తన పిల్లలుగా భావించి వారికి తల్లిదండ్రులు లేని లోటును తీరుస్తూ సేవలందిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ ను శాలువాతో సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు ఎం.ఎ.గౌస్, వై.లెనిన్,తొడుపునూరి రమేశ్ కుమార్ లు ఆశ్రమం లో ఉన్న పిల్లలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ప్రజలకు ప్రజా ప్రతిధులకు ప్రభుత్వ అధికారులకు వారధి లాంటి వారు జర్నలిస్టులు

**●జన సముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన జన్నారం ఎస్ ఐ గొల్లపెల్లి అనూష**

ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ జనవరి 14

జీతం లేని ఉద్యోగంతో ఒక
సమయం అంటూ లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే వారే జర్నలిస్టులని జన్నారం ఎస్ ఐ గొల్లపెల్లి అనూష అన్నారు. నిజమైన జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సమయపాలన ఉండదని ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల సమస్యలను ప్రభుత్వ అధికారుల



సమస్యలను ప్రత్యేక కథనాలతో ముందుకు సాగేలా చూస్తారు అని తెలియజేశారు. ఒక న్యూస్ పై స్పష్టత ఉంటేనే గాని వాటిని గుర్తించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు న్యూస్ రిపోర్టర్ శనిగారపు మహేష్ తెలంగాణ గలం రిపోర్టర్ ఐలవేణి నరసయ్య జనశక్తి రిపోర్టర్ శనిగారపు వెంకటేష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ కార్యకర్త బొమ్మిడి అభినయ్ పాల్గొన్నారు

## 16న శ్రీవారి పార్వేట ఉత్సవం.. ఆర్జిత సేవల రద్దు

తిరుమల: శ్రీవారి పార్వేట ఉత్సవం ఈనెల 16న కనుమ రోజు వైభవంగా జరగనుంది. అదేరోజున గోదా పరిణయోత్సవం నిర్వహిస్తారు. ఉదయం 5.30 నుంచి 6.30 గంటల మధ్య ఆండాళ్ అమ్మవారి మాలలను పెద్దజీయర్ మఠం నుంచి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకువెళ్లి స్వామివారికి సమర్పిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మలయప్ప, శ్రీకృష్ణ స్వామివార్లు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఆస్థానం, పార్వేట పూర్తయ్యాక స్వామివారు తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131